


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 06-06-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 233 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఈ ఏడాది కొత్త పథకాలు లేవు

### బడ్జెట్‌లో ప్రకటించిన పథకాల నిలిపివేత



న్యూఢిల్లీ : కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో ఖర్చును తగ్గించే పనిలో ఈ ఏడాది ఎలాంటి కొత్త పథకాలు ఉండవని ఆర్థిక మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది. నూతన పథకాల కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఎలాంటి ప్రతిపాదనలూ పంపవద్దని అన్ని మంత్రిత్వ శాఖలకూ సమాచారం చేరవేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ప్యాకేజ్‌తో పాటు ఇటీవల ప్రకటించిన ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజ్ అమలుకే ఖర్చును పరిమితం చేస్తామని, ఇతర పథకాలను ఈ ఆర్థిక సంవత్సరంలో అనుమతించమని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. కోవిడ్-19 వ్యాప్తితో ప్రభుత్వ ఆర్థిక వనరులకు అసాధారణ డిమాండ్ నెలకొన్న క్రమంలో మారుతున్న ప్రాధాన్యాతలకు అనుగుణంగా వాటిని సవ్యంగా వినియోగించు కోవాల్సి ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన నోట్ పేర్కొంది.

బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాలు కూడా మార్చి 31 వరకూ నిలిచిపోతాయని తెలిపింది. ఈ నూతన నిబంధనలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వాలన్నా దానికి వ్యయ విభాగం అనుమతి అవసరమని ఈ నోట్ వెల్లడించింది.

## దేశవ్యాప్తంగా 200 అర్బన్ ఫారెస్ట్‌లు అభివృద్ధి

ఢిల్లీ : దేశవ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో 200 అర్బన్ ఫారెస్ట్‌లను అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతీ ఏడాది జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. కోవిడ్-19 సంక్షోభం కారణంగా వర్చువల్‌గా వేడుకలను జరిపింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రం నేడు 'నగర్ వన్' పథకాన్ని ప్రకటించింది.

ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను కేంద్ర పర్యావరణశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా వచ్చే



ఐదేళ్లలో 200 అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్,

తరువాయి 2లో..

# మోసం చేసే మాటలు వద్దు

- నూతన పారిశ్రామిక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష
- గత ప్రభుత్వం మాదిరిగా కనికట్టు మాటలు వద్దు
- పరిశ్రమలకు మాట ఇస్తే ఖచ్చితంగా నెరవేర్చాలి : సీఎం వైఎస్ జగన్



తాడేపల్లి: స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి అందించారు. కొత్త పారిశ్రామిక విధానం, అనుమతుల విషయంలో విధివిధానాలపై సీఎం అధికారులతో చర్చించారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. పారిశ్రామిక విధానం నిజాయితీగా ఉండాలని, గత ప్రభుత్వం మాదిరిగా మోసం చేసే మాటలు వద్దని ఆయన స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ... వందలాది కోట్ల రూపాయలను ఖర్చుచేసి పరిశ్రమను పెడుతున్నప్పుడు, అనుకున్న సమయానికి అది ప్రారంభమయ్యేలా చూద్దాం. తద్వారా వారి కార్యకలాపాలకు ప్రభుత్వం తరపున ఊతమిచ్చి చేదోడుగా నిలుద్దాం. స్థిరమైన పెట్టుబడులు రావాలన్నా, పదికాలాలపాటు పరిశ్రమలు చక్కగా నడవాలన్నా అందుకు అనుకూలంగా పారదర్శక విధానాలు ఉండాలి అని ఆయన చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంపై ముఖ్యమంత్రి కొన్ని సూచనలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో కాలుష్య నివారణా పద్ధతుల్లో నిపుణులైన, ప్రఖ్యాత వ్యక్తులతో ఒక కమిటీని నియమించాలి. కనీసంగా ఇందులో నలుగురు సభ్యులు ఉండాలి. అలాగే ప్రపంచంలోని ప్రఖ్యాత సంస్థలతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డును టై అప్ చేయాలి. పరిశ్రమ ఏర్పాటు చేస్తానని ఎవరైనా ముందుకు వస్తే... ముందుగా ఆ ప్రతిపాదన పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఉన్న నిపుణులకు పంపాలి. ఆ కమిటీ ద్వారా అదివరకే టైఅప్ అయిన సంస్థలు ఆ ప్రతిపాదనపై అధ్యయనం చేయాలి. నివేదిక రాగానే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధ్యయనం చేసి సిఫార్సులు చేస్తుంది. ఈ కమిటీ సిఫార్సులు సానుకూలంగా వస్తే.. స్టేట్ ఇండస్ట్రీస్ ఇన్వెస్ట్‌మెంట్ కమిటీ ముందుకు ఆ ప్రతిపాదన వెళ్తుంది. వారు సంబంధిత పరిశ్రమకు చెందిన వ్యక్తులతో సమావేశమవుతారు. రాష్ట్ర ప్రభుత్వం పాలసీని వివరిస్తారు, అవగాహన కల్పిస్తారు. పెట్టబడుల్లో వారి విశ్వసనీయత, సమర్థతలను ఎస్ఐపీసీ పరిశీలించి ప్రతిపాదనకు అంగీకారం తెలిపితే, తర్వాత ఆ ప్రతిపాదన ఎస్ఐపీబీ ముందుకు వస్తుంది. ఎస్ఐపీబీ ఆ ప్రతిపాదనపై ప్రజంటేషన్ ఇచ్చాక.. ప్రభుత్వం క్లియరెన్స్ ఇస్తుంది. ఆ తర్వాత పరిశ్రమ ఏర్పాటు చేసేవారికి చేయూతగా సింగిల్ విండో విధానం నిలుస్తుంది. ఈ విధానం కారణంగా పెట్టుబడులు పెట్టేవారికి రిస్క్ తగ్గుతుందని, అనుకున్న సమయానికి పరిశ్రమలు ప్రారంభం అయ్యేందుకు వారికి తగిన తోడ్పాటు లభిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇదే పెట్టుబడిదారులకు అతిపెద్ద ప్రోత్సాహంగా నిలుస్తుందని అన్నారు. పరిశ్రమలకు, ప్రజలకు మేలుజరిగేలా ఈ విధానం నిలుస్తుందన్నారు. భవిష్యత్తు తరాలు కూడా మనకు ముఖ్యమని, పరిశ్రమలు రావడం, తద్వారా ఉద్యోగాల కల్పన

తరువాయి 2లో..

## జూన్ 8 నుంచి ఆలయాల్లో ఈ జాగ్రత్తలు పాటించండి : డబ్ల్యూహెచ్ఓ



న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాయి. మన దేశంలో కూడా గత రెండు నెలలకుపైగా లాక్‌డౌన్ కొనసాగుతున్నది. అయినా మహమ్మారి ప్రభావం ఏ మాత్రం తగ్గలేదు. దీంతో రోజు వారి కార్యకలాపాలను కొనసాగిస్తూనే కరోనా వైరస్‌ను కట్టడి చేయాలని పలు దేశాలు డిసైడయ్యాయి. అందులో భాగంగా దశల వారీగా లాక్‌డౌన్ సడలింపులు ఇస్తూ చివరికి లాక్‌డౌన్‌ను పూర్తిగా ఎత్తివేసేలా ప్రణాళికలు వేసుకుని అమలు చేస్తున్నాయి. ఈ ప్రణాళికలో భాగంగానే పలు దేశాలు ఆలయాల్లో భక్తుల ప్రవేశాలకు అనుమతులు ఇచ్చాయి. భారత్‌లో కూడా ఈ నెల 8 నుంచి ఆలయాలు తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో కరోనా నివారణకు ఆలయాల్లో అనుసరించాల్సిన విధానాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ

తరువాయి 2లో..

## ఏపీలో మరో 50 పాజిటివ్ కేసులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ వ్యాప్తి నెమ్మదిగా పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో (గురువారం ఉదయం 9 గంటల నుంచి శుక్రవారం ఉదయం 9 గంటల వరకు) 9,831 కోవిడ్ పరీక్షలు నిర్వహించగా, కేవలం 50 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 21 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జి అయ్యారు. దీంతో మొత్తం డిశ్చార్జి అయిన వారి సంఖ్య 2,294కు చేరింది. వైరస్‌తో

తరువాయి 2లో..

## గ్రామీణ ప్రాంతాలలో కరోనా ప్రబలకుండా చర్యలు

### ప్రధాన కార్యదర్శి నీలం సహాని



విశాఖపట్నం : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో కోవిడ్ - 19 ప్రబలకుండా వైద్య సేవలను విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సహాని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు వైద్య అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత దశలో కరోనా గ్రామీణ ప్రాంతాలలో విస్తరించే అవకాశం ఉన్నదని పి హెచ్ సి, సి హెచ్ సి, జిల్లా ఆసు



పత్రుల పరిధిలో ప్రణాళికాయుతంగా వైద్య సేవలను చేపట్టాలని సూచించారు.

**ఏజెన్సీ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**

విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి సూచించిన 10 అంశాలపై తగిన జాగ్రత్తలు చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో 36 ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి వాటి పరిధిలో ముఖ్యంగా మలేరియా ప్రబలే అవకాశం ఉన్నందున, దాంతో పాటుగా కోవిడ్ పై అందరికీ అవగాహన కల్పించడం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. మైదాన ప్రాంతంలో సి హెచ్ సి లు, జిల్లా ఆసుపత్రులు పరిధిలో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. విశాఖ నగరానికి రైలు, విమాన సర్వీసులు మొదలైన నందున నగరానికి వస్తున్న

తరువాయి 2లో..

## పరీక్షల తర్వాతే భక్తులను కొండపైకి అనుమతి

- ఆన్‌లైన్‌లో రోజుకు 3,000 దర్శనం టికెట్లు
- గ్రామ సచివాలయాల్లో కూడా టికెట్లు బుక్ చేసుకోవచ్చు
- బస్సులతో పాటు భక్తుల సామాగ్రికి శానిటైజేషన్
- క్యూలైన్‌లో విధులు నిర్వహించే వారికి పీపీఈ కిట్లు

**టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్**



తిరుమల : లాక్‌డౌన్ కారణంగా తిరుమల శ్రీవారి ఆలయంలో రెండు నెలలకు పైగా నిలిచిపోయిన భక్తుల దర్శనాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తిరిగి పునఃప్రారంభిస్తోంది. తొలుత ఈనెల 8 నుంచి టీటీడీ ఉద్యోగులు, స్థానికులతో మూడ్రోజులపాటు ప్రయోగాత్మకంగా ట్రయల్ రన్ పద్ధతిలో దర్శనాలను టీటీడీ ప్రారంభించనుంది. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లను టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ పరిశీలించారు. అనంతరం అనిల్‌కుమార్ సింఘాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి ఆన్‌లైన్‌లో శ్రీవారి దర్శనం టికెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో రోజుకు మూడు వేల టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు కొనుగోలు చేసిన వారికి గదులు కేటాయిస్తామని పేర్కొన్నారు. సరి, బేసి పద్ధతిలో గదుల కేటాయింపు ఉంటుందని, ఒక్కో రూమ్‌లో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. గ్రామ సచివాలయాల్లో కూడా ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. క్యూలైన్‌లో విధులు నిర్వహించే వారికి పీపీఈ కిట్లు ఇస్తామన్నారు. బస్సులతో పాటు భక్తుల లగేజీని కూడా పూర్తిగా శానిటైజ్ చేస్తామన్నారు. ప్రతీ రెండు గంటలకు ఒకసారి లడ్డూ కౌంటర్లను మారుస్తామని తెలిపారు. రోజూ ర్యాండమ్‌గా 200 మంది భక్తులకు పరీక్షలు

తరువాయి 2లో..



## నూకాంబికా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సిఎం జగన్, మంత్రి అవంతి చిత్ర పటాలకు పాలాభిషేకం



భీమునిపట్నం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, రెండవ విడత వాహన మిత్ర ద్వారా ఆటో డ్రైవర్లకు వారి ఖాతాలలో పది వేల రూపాయలు జమ చేసినందుకు గాను విశాఖ జీవీఎంసీ భీమిలి జోన్ 3వ వార్డ్ వైకాపా అభ్యర్థి మైలపల్లి భారతి ఆధ్వర్యంలో భీమిలి నూకాంబికా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాసరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా మైలపిల్లి భారతి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో అందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పుడు ఆటో డ్రైవర్లు సైతం లబ్ధిపొందుతున్నారని అన్నారు. ఆటోడ్రైవర్ పి.ఎర్రయ్య రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు పరచినట్లు ఏ ప్రభుత్వం ఇప్పటి వరకు అమలుచేయలేదని అన్నారు. కరోనా సమయంలో సి.ఎం మా గురించి ఆలోచించి 4నెలలు ముందుగానే రూ. 10,000 ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందనీ అన్నారు. ఆయన సి.ఎం గా ఉంటే ప్రజలందరూ సంతోషంగా ఉంటారనని అన్నారు. అదేవిధంగా భీమిలి నియోజకవర్గంలో మంత్రి అవంతీ ఉండడం నిజంగా భీమిలి ప్రజల అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మైలపల్లి. షణ్ముఖరావు, వైకాపా కార్యకర్తలు, నూకాంబికా ఆటో యూనియన్ గౌరవ అద్యక్షుడు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, అధ్యక్షుడు పీతల. శ్రీను, కార్యదర్శి కె. రామకృష్ణ ,వైసిపి నాయుకులు వాసుపల్లి కొండబాబు,వాసుపల్లి ఎల్లాజీరావు ( రంగ),అల్లిపిల్లి నర్సింగ రావు కె. రామ సూరప్పడు, కదిరి ఎల్లాజీ, ఎం. లక్ష్మణరావు, యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణం కాపాడడం మనందరి బాధ్యత



మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డ్ లో గల బీజేపీ నగర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ నేతృత్వంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ధోబి కాలనీ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పట్టణాల విస్తీర్ణం పెరగడంతో అడవులు నరికివేతకు గురవుతున్నాయి. తద్వారా వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జంతువులకు తిండి దొరక్క జనాల్లోకి వస్తున్నాయి. భవిష్యత్తులో పర్యావరణానికి మరింత ముప్పు వాటిల్లే అవకాశముందని అందువలన ప్రతిఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ వార్డు ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, కాలనీవాసులు భూమిక, టీ హారిక, వై రమ్య తదితరులు కోరారు.

### ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

## వైసీపీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమం



భీమునిపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సలాం ఇండియా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా జీ విఎంసి భీమిలి జోనల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు హాజరయ్యారు తగరపు వలస పెద్ద చెరువు దగ్గర మొక్కలు నాటారు అలాగే వై.సి.పి.పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,యూత్ అధ్యక్షుడు బింగి హరి కిరణ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నీలాపు సురేష్ తదితర సలాం ఇండియా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

## బిజేపి జనసేన ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ



భీమునిపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 3 వ వార్డు భీమిలి డివిజన్ లో బీజేపీ-జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత, 3వ వార్డు బీజేపీ కోశాధికారి పల్లా భరత్ కుమార్, బీజేపీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, తదితరులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంటుభుక్త సునీత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రకృతిని ప్రేమించాలని, పర్యావరణాన్ని రక్షించాలని, ఈరోజు ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యత స్వీకరించాలని ప్రతీ మనిషికి ఉండవలసింది ప్రకృతి పైన హక్కు కాదు ప్రకృతి పట్ల బాధ్యత అని అన్నారు.

అలాగే విశాఖ జివిఎంసి భీమిలి జోన్ ఒకటవ వార్డ్ పరిధి లో పర్యావరణాన్నీ పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం లో భాగంగా శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భీమిలి నియోజకవర్గం 1వ వార్డ్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థిని పరిమి భువనేశ్వరి ఆధ్వర్యంలో మొక్కలను నాటడం మరియు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత తెలుపుతు మొక్కలను పంచారు ఇందులో వార్డ్ ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.

## అక్రమ అరెస్టులకు సిపిఎం ఖండన

విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ విశాఖ నగరంలో గోపాలపట్నం పెట్రోల్‌బంక్ వద్ద శాంతియుతంగా మానవహారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. 14 మంది ప్రాణాలను బలిగొన్న ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యాన్ని అరెస్టు చేయకుండా, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రమాదకరమైన పాలిమర్స్ కంపెనీని నివాస ప్రాంతాల నుండి తరలించాలని మానవహారం చేపట్టిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, సిఐటియు నాయకులు డా॥ బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్‌లతో సహా 141 మందిని అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం దుర్మార్గమైన చర్య. ఇళ్ళ వద్ద సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, బి.జగన్, జి.అప్పలరాజు, ఎం.రాంబాబు, వై.అప్పలనాయుడులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య. అరెస్టు చేసిన వారిని బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎల్జీ పాలిమర్స్ కంపెనీని తరలించకపోతే పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమౌతామని హెచ్చరిస్తున్నాం.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



శ్రీకాకుళం : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీరు ఎస్.శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని గుజరాతిపేట పి.యన్.కాలనీలో గల కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీరు మాట్లాడుతూ ప్రపంచం కాలుష్య కోరల్లో చిక్కు కుందని, మన పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం వాతావరణంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయని, ఒకప్పుడు పేదవాడి ఊటీ గా పేరొందిన శ్రీకాకుళంలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దాని సంరక్షణ చూడాలని, వృక్ష సంపద ఎంత పెరిగితే మనం అంత పరిరక్షించ బడతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం తమ సిబ్బందితో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. నగరంలో పలు కూడళ్లలో పర్యావరణంకు సంబంధించిన బ్యానర్లు, గోడ పత్రికలు అతికించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కోవిడ్-19 నిబంధనల ప్రకారం సామాజిక దూరం పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పరిశ్రమల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఇంజనీర్లు బి.కరుణశ్రీ, సి.హెచ్.హరీష్, కార్యాలయ సిబ్బంది, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణం దినోత్సవంలో సంతోష్ బరాటం



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 7వ వార్డు లో జనసేన భీమిలి ఇంఛార్జి సందీప్ పంచకర్ల పిలుపు మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంతోష్ బరాటం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మిధిలపురి ఉడా కాలనీ గాంధీ విగ్రహం వద్ద మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ మన ఆరోగ్యం పర్యావరణం తోనే ముడిపడి ఉందని, పరిశ్రమలు, వాహనాలు తదితరల వాటినుంచి వెలువడుతోన్న క్లోరోఫోరో కార్బన్‌లు భూగ్రహాన్ని మరింత వేడెక్కిస్తూ పలు కాలుష్యాలకు కారణమవుతున్నాయిని. భూతాపం పెరగడంవల్ల పర్యావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుని జీవరాశుల మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయిని. మరోవైపు వాతావరణంలో మార్పుల కారణంగా జీవ వైవిధ్యం దెబ్బతింటుందని నిజానికి పర్యావరణం మన కంటికి కనిపించని విలువైన సంపద ఈ సంపదను మనం భావితరాలకు అందించాలని వారు ఆరోగ్యంగా జీవితాన్ని కొనసాగించాలని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళల దేవి కుబిరెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం

అన్నవరం : తూగో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చెళ్ళపిళ్ళ.ప్రసాద్ శర్మ, కూచిబొట్ల. ప్రసాద్,ముత్య.వెంకట్రావు మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్ మరియు ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## మోసం చేసే మాటలు వద్దు

ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి వెల్లడించారు. అదే సమయంలో ప్రజలకు, పర్యావరణానికి హాని జరకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

### నిజాయితీగా పారిశ్రామిక విధానం

త్వరలో తీసుకురానున్న ఇండస్ట్రియల్ పాలసీ విధివిధానాలపైన కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాలసీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకోదగ్గ అంశాలను అధికారులకు సూచించారు. ఇండస్ట్రీ పాలసీ నిజాయితీగా ఉండాలి. మోసం చేయకూడదు. పరిశ్రమలకు మాట ఇస్తే అది కచ్చితంగా నెరవేర్చాలి. పరిశ్రమలకు భూమి, నీరు, విద్యుత్ లాంటి సదుపాయాలు కల్పిస్తాం. నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందిస్తాం.

ప్రభుత్వం సానుకూలంగా, వారిపట్ల ప్రోయాక్టివ్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం నిజాయితీగా ఏం చేయగలదో అదే చెప్పాలని.. ఈ అంశాల ప్రాతిపదికగా పారిశ్రామిక విధానం తయారు చేయాలని సీఎం సూచించారు. ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక... ఆ ప్రతిపాదనలన్నీ వాస్తవ రూపంలోకి రావాలన్నారు. పరిశ్రమల విషయంలో కనికట్టు మాటలు వద్దని, గత ప్రభుత్వం ఇలాంటి మాయ మాటలు చెప్పి రూ.4 వేలకోట్లు ఇన్సెంటివ్‌లను బకాయిలుగా పెట్టిందని సీఎం గుర్తు చేశారు. ఆ బకాయిలను తీర్చడానికి తమ ప్రభుత్వం ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. ఎంఎస్ఎంఈలకు ఇప్పటికే ఒకవిడతలో రూ.450 కోట్లు చెల్లించామని, మిగిలిన డబ్బును చెల్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈలకు చెల్లించిన తర్వాత రంగాలవారీగా, దశలవారీగా బకాయిలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. 75శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలని చట్టం తెచ్చామని, దానికోసం యువతకు అవసరమైన నైపుణ్యాన్ని మనమే కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది పరిశ్రమలకు చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. స్థానికుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందన్నారు. అంతేకాక స్థానికంగానే వారికి నైపుణ్యమున్న మానవనరులు లభిస్తాయన్నారు. సమీక్షలో డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మేకపాటి గౌతం రెడ్డి, బొత్స సత్యనారాయణ, గుమ్మనూరి జయరాములు, బాలినేని శ్రీనివాసరెడ్డి, కురసాల కన్నబాబు, సీఎస్ నీలం సాహ్ని, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్ సహా అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో మరో 50 పాజిటివ్ కేసులు

నిన్న ఇద్దరు మరణించారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శుక్రవారం హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,427 కేసులు నమోదవ్వగా, 73 మంది కరోనాతో పోరాడి మృతి చెందారు. ప్రస్తుతం 1,060 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## దేశవ్యాప్తంగా 200 అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి

మున్సిపల్ విభాగం, ఎన్జీవోలు, కార్పొరేట్స్, స్థానిక పౌరులు, ప్రజల సహకారం, భాగస్వామ్యంతో ఈ నగర వనాలను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. యూనైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ఈ ఏడాది పలు కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. బయోడైవర్సిటీ ఈ ఏడాది థీమ్ కాగా.. కేంద్రం థీమ్ నగర్ వన్(అర్భన్ ఫారెస్ట్).

### నగరానికి ఊపిరితిత్తులుగా అర్బన్ ఫారెస్ట్

ఈ పార్కులు నగరాల ఊపిరితిత్తులుగా పనిచేస్తాయని ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. అటవీశాఖకు చెందిన భూముల్లోనే మొదటగా మొక్కల పెంపకం చేపడతామన్నారు. అనంతరం స్థానిక సంస్థలు అందించే భూముల్లో వనలా అభివృద్ధిని చేపడతామన్నారు. ప్రత్యేక ఏకాగ్రతతో జీవ వైవిద్యానికి ప్రకృతి కోసం సమయం కేటాయించాలన్నారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. ప్రపంచ జీవవైవిద్యంలో భారతదేశం 8 శాతాన్ని కలిగిఉందని మంత్రి తెలిపారు. ప్రపంచ భూభాగంలో 2.5 శాతం, జనాభాలో 16 శాతం, పశు సంతతి, 4 శాతం మాత్రమే మంచినీటి వనరులను కలిగి ఉండటం వంటి అనేక అవరోదాలు ఉన్నప్పటికీ జీవవైవిద్యంలో భారత్ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. జీవవైవిధ్యం భారతీయ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు.

## జూన్ 8 నుంచి ఆలయాల్లో ఈ జాగ్రత్తలు పాటించండి : డబ్ల్యూహెచ్ఓ

మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆలయాలను, ప్రార్థనా స్థలాలను తరచూ శానిటైజ్ చేయాలని, భక్తులు తగిన దూరం పాటించేలా చూడాలని, కరోనా లక్షణాలు ఉన్నవారిని గుర్తించే ఏర్పాట్లు చేయాలని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేసింది. ఆలయాల్లో చేతులు శుభ్రపరుచుకొనే సౌకర్యాలు ఉండాలని, డిస్పోజబుల్ టిష్యూలు, వ్యర్థాలను పడేసే తొట్టెలను ఏర్పాటు చేయాలని డబ్ల్యూహెచ్ఓ సూచించింది. భక్తులు పరస్పర జాగ్రత్తలు పాటించాలని, ప్రార్థనా మందిరాల తలుపు గడియలు, స్విచ్చులు, భక్తులు నడిచే మార్గాల్లో, మెట్ల దగ్గర ఉండే రెయిలింగ్‌లను డిటర్జెంట్లతో తరచూ శుభ్రపర్చాలని, ఆలయాల పరిసరాలన్నింటిని తరచుగా శానిటైజ్ చేయాలని డబ్ల్యూహెచ్ఓ పేర్కొన్నది.

## గ్రామీణ ప్రాంతాలలో కరోనా ప్రబలకుండా చర్యలు

ప్రయాణీకులను పరీక్షలు చేసి క్వారంటైన్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా విమాన సర్వీసులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రైలు ప్రయాణికుల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులు కూడా ప్రారంభం అయితే వాటిపై కూడా దృష్టి పెడతామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో హైదరాబాద్ నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తదితరులు పాల్గొనగా విశాఖపట్నం నుండి వి ఎం ఆర్ డి ఎ సహాయ కమిషనర్ జిలాని, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, వసుంధర, భాస్కర్ ఇంచార్జ్ డిటిహెచ్ డాక్టర్ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల తర్వాతే భక్తులను కొండపైకి అనుమతి

నిర్వహిస్తామని, పరీక్షల తర్వాతే కొండపైకి అనుమతినిస్తామన్నారు. ప్రస్తుతానికి కల్యాణకట్ట వద్దకు అనుమతి లేదన్నారు. హుండీ, అన్నప్రసాదం దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఈవో సూచించారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా పరిమితంగానే భక్తులకు అనుమతిస్తామన్నారు. తిరుమలలో గడువు దాటిన వస్తువులు తొలగిస్తామన్నారు. కేంద్రం నిబంధనల పర్యవేక్షణకు సీనియర్ అధికారులు నియమిస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ స్పష్టం చేశారు.

### సిఫార్సు లేఖలకు అనుమతి లేదు: ధర్మారెడ్డి

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే శ్రీవారి భక్తులు ఆయా రాష్ట్రాల అనుమతితోనే టికెట్లు తీసుకోవాలని టీటీడీ అదనపు ఈవో ధర్మారెడ్డి పేర్కొన్నారు. 24 గంటలు పర్యవేక్షిస్తూ భక్తుల దర్శనానికి అనుమతిస్తామన్నారు. ఉదయం గంట మాత్రమే ప్రోటోకాల్ వీఐపీఎలకు అనుమతి ఉంటుందన్నారు. సిఫార్సు లేఖలకు అనుమతి లేదన్నారు. శ్రీవాణి ట్రస్ట్ భక్తులకు ప్రస్తుతానికి అనుమతి లేదని ధర్మారెడ్డి పేర్కొన్నారు.




*32వ వార్డ్ అల్లిపురం పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా వార్డ్ పార్టీ ఆఫీసు నందు వాహనమిత్ర, ఆటో కార్మికులకు ప్రగతి భారతి ఫౌండేషన్ సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన వీ ఏం ఆర్ డీ ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ కార్యకర్త కార్పొరేటర్ అభ్యర్థి మూలే రామిరెడ్డి , సలీం , అప్పన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.*

# వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం పోటీలు







విశాఖపట్నం : కరోనా కారణంగా ఇంటికే పరిమితమైన పిల్లలలో ఉత్సాహం నింపేందుకు వి సి సి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో ఉన్న దాదాపుగా 100 క్లబ్లలో డ్రాయింగ్, వ్యాస రచన , షార్ట్ వీడియో పోటీలను నిర్వహించింది. ఇంటి దగ్గరే వారే ఉండి పిల్లలు ఈ పోటీలలో పాల్గొన్నారు. చాలా మంది పిల్లలు ప్రకృతికి కరోనా వైరస్ కి ఉన్న సంబంధాన్ని వారి చిత్రాలలో చూపించారు. ఈ ప్రకృతిని రక్షించాలంటే చెట్లు బాగా పెంచాలని, కాలుష్యాన్ని తగ్గించాలని వారు గీసిన డ్రాయింగ్ లలో చూపించారు. కరోనా వ్యాప్తి చెందకుండా మాస్క్ ధరించడం, దూరం దూరంగా ఉండడం, ఇంట్లోనే ఉండాలి అనే సందేశాన్ని కూడా వారి చిత్రాలలో ప్రదర్శించారు. ఈ పోటీలకు రోటరీ క్లబ్ విశాఖపట్నం , ఇషరే సంస్థలు సహకారం అందించాయి. ఈ కార్యక్రమం సుధ, శైలజ, సరోజినీ, సాహినా, సనా, మనీషా, నిహారిక, సుశీల, నీలవేణి, హరిత నిర్వహించారు.

# అర్బన్ కమ్యూనిటీ సిబ్బందికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్



విశాఖపట్నం : నగర పరిధిలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువలన, మలేరియా, డెంగీ వంటి విష జ్వరాల బారి నుండి పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడానికి అర్బన్ కమ్యూనిటీ అభివృద్ధి విభాగంలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది పాటు పడా లని కమీషనర్ డా. జి. సృజన కోరారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో, అర్బన్ కమ్యూనిటీ విభాగంలో పనిచేస్తున్న సమాఖ్య రిసోర్సు పెర్సన్, హెల్త్ రిసోర్స్ పెర్సన్స్ భీమామిత్రులు, కళ్యాణ మిత్రలు మొదలగు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పట్టణాభివృద్ధి విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని వారందరూ రాబోయే వర్షాకాలం, శీతాకాలం సీజన్లో వచ్చే విష జ్వరాలు, అంటువ్యాదులపై తోటి మహిళలకు సంఘాల సమావేశ కాలంలో చర్చించాలని, ముఖ్యంగా మురికివాడలలోను, బలహీనవర్గాల కోలనీలో నివసించే ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని వారిని కోరారు. ప్రస్తుతం ప్రపంచమంతా కరోనా వ్యాధితో బాధపడుతున్నందున మరింత జాగ్రత్తగా, పరిశుభ్రంగా జీవనం కొనసాగించాలన్నారు. ముఖ్యంగా ఇంటిలో గల మహిళలకు పూర్తిగా ఈ వ్యాదులపై అవగాహన కల్పిస్తూ, చెత్తను కాలువలో పారేయ కుండా వేరుచేసి పారిశుధ్య కార్మికునికి అప్పగించడం, పాత నీటినిల్వలు ఉన్న కుండీలను శుభ్రంచేసి ప్రతీ ఆదివారం డ్రై డే గా పాటించడం, వేడి ఆహారపదార్ధాలు, వేడినీరు వృద్ధులకు, చిన్నపిల్లలకు ఇవ్వడం, మలేరియా, డెంగీ వ్యాదులు వ్యాప్తి చేసే దోమలు కేవలం మంచి నీటి నిల్వలలోనే ఉంటాయని భోధించడం వంటివి చేయా లన్నారు. ప్రతి ఇల్లాలు ఆరోగ్యమే ఆ ఇంటి ఆరోగ్యమని కొనియాడారు. పట్టణాభివృద్ధి విభాగంలో పనిచేస్తున్న ప్రతి మహిళా ఉద్యోగి/ సిబ్బంది ముందు వారి ఇండ్లలో తగు జాగ్రత్తలు పాటించాలని అప్పుడే వారు ఇతరులకు భోధించగలగుతారని అన్నారు. జి.వి.యం.సి. బయాలజిస్ట్ ఆద్వర్యంలో మలేరియా విభాగపు సిబ్బంది సమావేశంలో పాల్గొన్న వారందరినీ, అంటు వ్యాదులు ఏ విధంగా ప్రబలుతాయో ప్రదర్శన పూర్వకంగా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కమీషనర్ డా. సన్యాసిరావు, సి.యం.ఒ.హెచ్. డా. శాస్త్రి, యు.సి.డి. విభాగపు పథక సంచాలకులు వై. శ్రీనివాసరావు, బయాలజిస్ట్ పైడిరాజు, మలేరియా సిబ్బంది, ఎ.పి.డి.లు, డి.యం.సి.లు, సి.డి.ఓ.లు. సోషల్ వర్కర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యవర్ యూనివర్సిటీ నిర్వహణ : రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ విద్యార్థుల సందేహాలకు సమాధానమిచ్చారు. మెత్తం 37 మంది ఫోన్లో సంప్రదించారు. డిగ్రీ, పీజీ పరీక్షలు, ఆర్ సెట్, ఎంసిఏ, దూరవిద్య ఎంబిఏ, రీ వేల్యుయేషన్, ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ తదితర అంశాలపై ఫోన్లో సందేహాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, రవీంధ్ర బాబు,ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, సిఇ సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గోశాలలో ఏరువాక పౌర్ణమి వేడుకలు



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి కృష్ణాపురం గోశాలలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు పౌర్ణమి పురష్కరించుకుని ఎద్దులను నాగలి ని సుందరం గా అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం ఈఓ ఎం వేంకటేశ్వర రావు నాగలి పట్టి పొలం దున్నారు ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు ఏ ఈ ఓ వై శ్రీనివాస రావు గోశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**గత నెల ఏప్రిల్ 8న ప్రమాదవశాత్తు మరణించిన 89వార్డ్ కొత్తపాలెంకి చెందిన గంగవరం పోర్టు ఉద్యోగి దాడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నష్టపరిహారం నిమిత్తము 20 లక్షల రూపాయలను విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు చేతులు మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు గంగవరం పోర్ట్ జనరల్ మేనేజర్ ప్రసాద్, 89వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ్ మొదలగువారు పాల్గొన్నారు.**

# ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

***50వ వార్డ్ టీడీపీ అభ్యర్థి ఎస్. వరప్రసాద్***



మురళీనగర్ : స్థానిక 50 వ వార్డు మురళి నగర్ లో విశాఖపట్నం అర్బన్ తెలుగు యువత ఉపాధ్యక్షులు 50 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మీడ 'యాతో మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే పచ్చదనం ఒకటే మార్గమని అందరూ తప్పనిసరిగా ఇంటి దగ్గర చెట్లు నాటాలని నాటిన చెట్లు కాపాడుకోవాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా చెట్లు నాటారు.

ఈ కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పన్నకు మూడవ విడత చందన సమర్పణ



సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న భక్తుల కొంగు బంగారం ఆంధ్రుల ఆరాధ్య దైవం చందనం లో కొలువై ఉన్న ఆ సింహాద్రి నాధునికి చందన సమర్పణ లో భాగంగా మూడవ దఫా చందనం సమర్పణ జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి శుక్రవారం నాడు వైదికులు సాంప్రదాయ బద్దంగా జరిపారు. ముందుగా స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు అనంతరం ముందుగా సిద్ధం చేసిన సుంగంద ద్రవ్య వనమూలికల మిలిత చందనం ను స్వామికి సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు లాక్ డౌన్ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో వైదిక సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు.

# మధురవాడలో కరోనా కలవరం...




మధురవాడ : విశాఖలో కరోనా వైరస్ విజృంభిస్తుంది ప్రతి రోజు ఎదో ఒక ప్రాంతంలో పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి, తాజాగా శుక్రవారం మధురవాడ లో కరోనా సోకిందని అనుమానితుడిని నగరంలోని ప్రథమ హాస్పిటల్ క్వారంటైన్ కు తరలించడంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అధికారులు మధురవాడ వంతనే దగ్గర గల ఏ బి సి అపార్ట్మెంట్ వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టి సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు అందించిన సమాచారం మేరకు ఈనెల 1వ తేదీన ఇండిగో ఫ్లైట్ లో వచ్చిన వ్యక్తి విజయనగరం జె ఎన్ టి యు క్వారంటైన్ లో చేరగ 3వ తేదీన అతడికి పరీక్షలు నిర్వహించారు. పరీక్ష ఫలితాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది. అయితే అతడు అక్కడి నుండి విశాఖ లోని మధురవాడ ఏబిసి అపార్ట్మెంట్ నివాసముంటున్న తన బావతో కలిసి వచ్చేసాడు. సమాచారం అందుకొన్న విశాఖ జిల్లా వైద్య నగరంలోని ప్రథమ హాస్పటల్ క్వారంటైన్ కు తరలించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రిపోర్టులు వచ్చేంతవరకు స్థానిక ప్రజలు మరింత అప్రమత్తంగా నిబంధనలుపాటించాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు.

# మమ్మల్ని బ్రతకనీయండి




విశాఖపట్నం : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, ఎల్.జి పాలిమర్స్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు గోపాలపట్నం పెట్రోల్ బంక్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమం అత్యంత జయప్రదమైంది. రాష్ట్ర ప్రభుత్వం, వందలాది మంది పోలీసులతో నిర్బంధాన్ని ప్రయోగించి ఈ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించింది. నాయకులను రాత్రి ఇళ్లవద్దే అరెస్టులు కొనసాగించింది. అయినా ప్రజలయొక్క మనోభవాలను తిప్పికొట్టలేకపోయింది. "మమ్మల్ని బ్రతకనీయండి" అనే నినాదంతో ఈ పోరాటం జరిగింది. వందలాది మంది ప్రజాతంత్ర ఉద్యమకారులు ఈ పోరాటంలో పాల్గొన్నారు. పోలీసులు 141 మందిని అరెస్టులు చేసింది. ఈ పోలీసులే పాలిమర్స్ గ్యాస్ లీక్ సందర్భంగా కేసులుపెట్టినప్పటికీ మేనేజ్మెంట్లో ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేకపోయింది. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయం చేయాలని అడిగితే వామపక్ష ప్రజాతంత్ర నాయకులను అరెస్టులుచేసి, ఆర్ఆర్వెంకటాపురంలో 14 మంది మృతికి కారణమైన యాజమాన్యాన్ని అరెస్టుచేయలేకపోవడం వీరియొక్క ప్రభుభక్తి చాటుకున్నది. నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన పోలీసులు యాజమాన్యం కొమ్ముకాయడం ప్రజలు గమనిస్తున్నారు. అరెస్టైన వారిలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, సిఐటియు నగర అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శులు ఆర్కెఎస్వి కుమార్, ఎం.జగ్గునాయుడు, ఎల్జిపాలిమర్స్ గ్యాస్ బాధిత పోరాట కమిటీ నాయకులు పి.వెంకటరెడ్డి, ఉరుకూటి రాజు, బి.గంగారావు, బొట్టా ఈశ్వరమ్మ, బి.రమణి, డివైఎఫ్ఐ నాయకులు యుఎస్ఎన్రాజు, పి.మణి, బి.సూర్యమణి, ఎస్.రంగమ్మ, బి.సుధారాణి, రాంబాబు, అప్పలనాయుడు తదితరులను అరెస్టులు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు ఎల్జి పాలిమర్స్ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి. నేడు జరిగిన ఆందోళన మమ్మల్ని బ్రతకనీయండి, నిజాయితీ వ్యవహరించండి. ఈ నినాదం వెనుకవున్న ప్రజల యొక్క ఆవేదనను అర్థం చేసుకోవాలి. పోలీసులు వ్యవహరించిన దురుసు చర్యలను సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. బేషరతుగా అరెస్టు చేసిన వారందరిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.



# పచ్చదనంతో పర్యావరణానికి మేలు

**51వ వార్డులో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ రెయ్యి వెంకటరమణ**



కంచరపాలెం : పచ్చ ధనం పెంపొందించడం ద్వార పర్యావరణానికి మేలు చేకూరుతుందని 51 వ వార్డులో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ రెయ్యి వెంకటరమణ పెర్కొన్నారు.

ఈమేరకు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 51వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యం లో శుక్రవారం ఉదయం మాధవధార, అంబెద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు నిర్వహించమన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ దేశంలో అటవీ శాతం 33 శాతం ఉండాల్సి ఉండగా అది కేవలం 24 శాతానికి పడిపోయిన సంఘటన చూస్తున్నామని దాన్ని మనం పరిరక్షించాల్సిన అవసరం మన రాష్ట్ర ప్రజలందరి పైన ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యావరణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు .

అక్సిజన్ చెట్ల ద్వారా మనకు లభిస్తుందని . ఇప్పుడు మనం వాడుతున్న ప్లాస్టిక్ స్వచందంగా బావి తరాలవారికి చక్కటి వాతావరం అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు . ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణానికి కాపాడే విధంగా ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్, బూత్ మెంబెర్స్, శ్రేయోభిలాషులు పాల్గున్నారు .

# విజయభాను సంపాదకీయం

## మానవాళి ఎదుర్కొనే కొన్ని సమస్యలు !

శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంత అభివృద్ధి చెందినా మానవాళి ఎదుర్కొనే కొన్ని సమస్యలు మాత్రం అదేవిధంగా పరిష్కారం లేకుండానే ఉండిపోవడం ఆశ్చర్యకరం. ప్రపంచమంతా ఒక వైరస్‌ను కట్టడి చేయలేక చేతులెత్తేసిన సందర్భమిది. ఇది చాలదన్నట్టు మిడతల దాడి మొదలైంది. మిడతలు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పయనించే కొద్దీ భారీ నష్టం సంభవిస్తూ ఉన్నది. గత మూడు దశాబ్దాలలో ఈ స్థాయిలో మిడతల దాడి జరుగడం ఇదే మొదటిసారి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రల్లో మిడతలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. అవి మహారాష్ట్రలోని విదర్భలోకి ప్రవేశించాయని తెలియగానే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒక కమిటీని వేసి వాటిని కట్టడి చేసేందుకు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఏ సమస్యనైనా దృఢంగా ఎదుర్కొనే తెలంగాణ ప్రభుత్వం పట్ల రైతులకు నమ్మకం ఉన్నది. ఒక రాష్ట్రంగా మనకున్న పరిమితమైన హంగులతో పోలిస్తే మిడతలను ఎదుర్కోవడానికి సిద్ధపడిన తీరు ప్రశంసనీయమే.

మన దేశంలోకి మిడతల దండు ప్రవేశించిన సమయం కొంత ఊరట కలిగిస్తున్నది. ఇప్పటికే యాసంగి పంటకాలం పూర్తయింది. వానకాలం పంట ఇంకా మొదలుకాలేదు. సంతానోత్పత్తికి అనుకూలంగా కొంత ఉష్ణ ప్రాంతమై ఉండి, వానలు కురిసి ఆహారం లభించగలిగితే మిడతల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. ఈ సారి రాజస్థాన్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అంచనా. ఈ నేపథ్యంలో విత్తనాలు వేసే కాలం మిడతలు గుడ్లు పెట్టి, వాటి సంఖ్యను పెంచుకోవడానికి అనుకూలంగా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మిడతల దండు మళ్ళీ వానకాలం పంటకు చేటు తేవచ్చు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ఈ వెల్లడించిన సమాచారం గమనార్హమైనది. మిడతల దండు మొదట తూర్పువైపు బీహార్, ఒడిషా వరకు ప్రయాణించి, ఆ తర్వాత జూలై నాటికి మళ్ళీ పశ్చిమాన రాజస్థాన్ వరకు దశలవారీగా రావచ్చు. నైరుతి రుతుపవనాలకు అనుగుణమైన గాలులను బట్టి వాటి ప్రయాణం ఉంటుంది. అందువల్ల ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ముందుగానే సిద్ధపడాలి.

ఆఫ్రికా ఖండంలోని ఇథియోపియా, సోమాలియా తదితర దేశాలలో మిడతల సంఖ్య భారీగా పెరుగుతున్నదనేది కొన్ని నెలల ముందే తెలుసు. అక్కడి నుంచి పశ్చిమాసియాలోని యెమన్, ఒమన్ మీదుగా ఇరాన్-పాకిస్థాన్ సరిహద్దుల్లోకి మిడతలు ప్రవేశించాయని, అక్కడ వాటి సంతానోత్పత్తి సాగుతున్నదని హెచ్చరికలు వెలువడ్డాయి. ఆ తర్వాత భారత పాకిస్థాన్ సరిహద్దుల్లోకి కూడా మిడతలు చేరాయని కూడా తెలిసింది. కొన్నినెలల ముందే వీటి పుట్టుక గమనం తెలిసి కూడా అంతర్జాతీయస్థాయిలో సమష్టి కార్యాచరణ చేపట్టలేకపోవడం ఆశ్చర్యకరం.

మిడతల ఉనికిని గుర్తించడానికి ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం ఉపయో గపడ్డది. కానీ ఉమ్మడి ప్రయోజనాలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేనప్పుడు ఎంత సాంకేతిక అభివృద్ధి జరిగితే మాత్రం ఏమి లాభం! కరోనా వైరస్, మిడతల దాడుల వంటివి విరుచుకుపడినప్పుడైనా మనం ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిది.

## సత్యదేవుని దర్శనమునకు వేళాయెరా!

**- 8వ తేదీ నుండి సత్యదేవుని దర్శనములు పునః ప్రారంభం**

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో కరోనా వైరస్ నివారణ కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లాక్ డౌన్ విధించడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 20వ తేదీ నుండి భక్తులకు శ్రీ స్వామివారి దర్శనములు,ఇతర ఆర్జిత సేవలు నిలిపి వేసారు.అయితే కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 8వ తేదీ నుండి ఆలయాలు తెరుచుటకు అనుమతి లభించడంతో భక్తులకు శ్రీ స్వామివారి దర్శన భాగ్యము కలుగుతుంది.ఈ సందర్భంగా శ్రీ స్వామివారి దర్శనార్థము వచ్చిన భక్తులకు కరోనా నియంత్రణ చర్యలో భాగంగా ప్రతీ భక్తుడు వారి యొక్క ఆధార్ కార్డు మరియు వారి పూర్తి వివరములు తీసుకొని ఇద్దరి మధ్య తప్పనిసరిగా ఆరు అడుగుల దూరం పాటించే విధంగా మరియు ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా మాస్కులు ధరించి,హ్యాండ్ శానిటైజర్లు ఉపయోగించి సుమారుగా గంటకు 300 మందిని స్లాట్ పద్ధతిలో మాత్రమే దర్శనమునకు అనుమతించేలా నిర్ణయించి చర్యలు తీసుకొనుట జరుగుచున్నది.

## గోదావరిపై కొత్త ప్రాజెక్టులేవీ లేవు : రజత్‌కుమార్



హైదరాబాద్: గోదావరి నదిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని జలసౌధలో గోదావరి నదీయాజమాన్య బోర్డు సమావేశం జరిగింది. ఇరు రాష్ట్రాల తరఫున అధికారులు, ఇంజినీర్లు తమ వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ తరపున బోర్డులో వాదనలు వినిపించిన రాష్ట్ర నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ వివరాలను వెల్లడించారు. గోదావరి బేసిన్‌లో ఒక్క కొత్త ప్రాజెక్టు లేదని వెల్లడించామని, కాళేశ్వరం, తుమ్మిడిహట్టి ప్రాజెక్టులను కొత్త ప్రాజెక్టులుగా పరిగణించకూడదని కోరామని చెప్పారు. తెలంగాణకు రావాల్సిన వాటా ప్రకారమే ఎత్తిపోతల నిర్మాణం చేపట్టామని చెప్పారు. పోలవరం, పట్టిసీమపై బోర్డు దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. పోలవరం నుంచి పట్టిసీమకు 80 టీఎంసీల నీటిని తరలిస్తున్నారని వెల్లడించారు. టెలిమెట్రీల విషయం ఎక్కడా దాటిపెట్టడం లేదని తెలిపారు. సాంకేతిక సమస్యలపై కృష్ణా, గోదావరి బోర్డులకు స్పష్టంగా చెప్పామన్నారు. గోదావరి బేసిన్‌లో తమకు 967 టీఎంసీల వాటా ఉందని చెప్పారు. గోదావరి బేసిన్‌లో టెలిమెట్రీ ఏర్పాటుపై కమిటీ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని ప్రాజెక్టులకు అనుమతులు ఉన్నాయని చెప్పారు. 2014 జూన్ 2 వరకు పూర్తయిన ప్రాజెక్టుల గురించి అడగవద్దని కోరామన్నారు. గోదావరి నదిపై తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న కాళేశ్వరం, సీతారామ, తుపాకులగూడెం, లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టులతోపాటు రామప్ప నుంచి పాకాల వరకు నీటి తరలింపు విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. గురువారం కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం జరిగిన విషయం తెలిసిందే.

## 27, 28వ వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమం



భీమునిపట్నం :వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు నమ్మి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా భీమిలి 27 28 వ వార్డు గల బాలాజీ నగర సచివాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 1 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అక్కరమని రామ నాయుడు , భీమిలి వర్కింగ్ ప్రెసిడెంట్ జగుపిల్లి ప్రసాద్, భీమిలి యువజన విభాగం అధ్యక్షుడు బింగి హరికిరణ్ రెడ్డి, 27 వ వార్డు ప్రెసిడెంట్ వెంకటప్ప రావు, 27, 28 వార్డులలో సచివాలయం సిబ్బంది మరియు వాలెంటర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కె.కె రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వార్డు అక్కయ్యపాలెం ఎన్.జీ.జీ.ఓ.ఎస్ కాలనీలో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం 26వార్డులో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు చేతులు మీదుగా 200మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడుతూ అధికారం చేపట్టి 12నెలలులోపే పాదయాత్ర సమయంలో ఏవిధంగా అయితే నేను విన్నాను - నేను వున్నాను అని చెప్పారో ఆరోజు చెప్పిన దాని కంటే మిన్నగా చెప్పిన సమయం కంటే ముందుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక జగన్మోహన్ రెడ్డి గారిది మాత్రమేనని, గతంలో రాజకీయ నాయకులను చూసాము కేవలం రాజకీయాలు కోసం, స్వార్థం కోసం రాజకీయాలు చేస్తే ఈయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు ఒక జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. కావున మీ అందరి దీవెనలు, మీఅందరి మద్దతు ఎప్పుడు జగన్మోహన్ రెడ్డి పై ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 26వార్డు అభ్యర్థి పీలా వెంకట లక్ష్మీ,అమ్మాజీ,26వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు అందజేత

చీడికాడ : చీడికాడ మండలం తునివలస గ్రామం లో సర్పంచ్ పడాల అప్పలనాయుడు వరహాపురం మాజీ సర్పంచ్ రాజు నాయుడు తదుపరి వాలంటీర్ల చేతిమీదుగా విత్తనాలు రైతులకు అందజేయడం జరిగింది.



*ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ళ నాని ని సీతమ్మదారలో గల ఆయన నివాసములో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ14వార్డు వైకాపా అభ్యర్థి కె.అనిల్ కుమార్ రాజు,సి. హెచ్ స్వరూప్ ,బల్లా శ్రీను,తదితరులు కలిసారు.*

## అప్లాస్టిక్ అనీమియా రోగికి విశాఖ ఎంపీ ఎంవీవీ బాసట

**- రూ.3లక్షల ఎల్ ఓ సీ అందజేత**



విశాఖపట్నం : వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ ఆసుపత్రి లో అప్లాస్టిక్ అనీమియా తో బాధపడుతున్న ఓ వ్యక్తికి విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ బాసటగా నిలిచారు. లా సన్స్ బే కాలనీ ప్రాంతానికి చెందిన తెడ్డు శంకర రావు గత కొంత కాలంగా ఈ వ్యాధితో బాధపడుతున్నాడు. అప్లాస్టిక్ అనీమియా వ్యాధి చికిత్సకి సంబంధించి వైద్యం అవసరం అని వైద్యులు సూచించడంతో ఆ కుటుంబ సభ్యులు సహాయార్థం ఎంపీ ని ఆశ్రయించారు. స్పందించిన ఎంవీవీ

ప్రధాన మంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ కింద సదరు వ్యక్తికి ఆర్థిక సహాయనికై కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి ఆసుపత్రి ఖర్చులకు రూ.3 లక్షల మంజూరు చేస్తూ కేంద్రం నుంచి ఆమోదం లభించింది. ఆ మంజూరైన ఎల్ ఓ సీ లను వారి కుటుంబ సభ్యులకు లా సన్స్ బే కాలనీ లో ఉన్న విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పార్టీ ఆఫీసు లో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తెడ్డు శంకర రావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా పరిపుష్టి లేని తమకు దన్నుగా నిలిచి , ఈ సహాయం తమకు అందజేసేందుకు కృషిచేసిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. ఎంపీ మాట్లాడుతూ తన పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరికీ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

## సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన ప్రొబేషనరీ ఆఫీసర్స్



అమరావతి : 2018 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ ప్రొబేషనరీ ఆఫీసర్స్ శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ముఖ్యమంత్రిని కలిసిన యువ ఐఎఫ్ఎస్ అధికారుల్లో సుమన్ బెనీవాల్, వినీత్ కుమార్, జి. విఘ్నేష్ అప్పారావులు ఉన్నారు. కాగా వీరి వెంట రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఎస్. ప్రతీప్ కుమార్ కూడా ఉన్నారు.

**ఎస్ఎస్ఎల్ గ్రూఫ్ రూ. 50 లక్షల విరాళం**

అమరావతి : కోవిడ్-19 నివారణలో భాగంగా సహాయ చర్యల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ఎన్ ఎస్ ఎల్ గ్రూఫ్ రూ.50 లక్షలు విరాళమందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎల్ గ్రూఫ్ ఛైర్మన్ ఎం. ప్రభాకర్‌రావు క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌ను కలిసి చెక్కును అందించారు. ఆయన వెంట ఎండీ ఎం. వెంకరామచౌదరి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. అంతేగాక కోటి రూపాయల విలువైన శానిటైజర్లు పంపిణీ చేయనున్నట్లు ఎన్ఎస్ఎల్ గ్రూఫ్ పేర్కొంది.

## రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడు మృతి





మధురవాడ క్రైం : ఆనందపురం జాతీయ రహదారిపై గోరా రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడు మృతి చెంది నట్టు ఆనందపురం పోలీసులు తెలిపారు.

పోలీసులు తెమిలిపిన వివరాలప్రకారం భార్య మీనాక్షి తో కలిసి మారికవలస లో నివాసముంటున్నాడని. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కుంటి భద్ర గ్రామం గ్రామానికి చెందిన అగత మోడీ చంద్రశేఖర్ శుక్రవారం మారికవలస నుండి తన స్వగ్రామానికి వెళుతుండగా వెనక నుండి వస్తున్నా లారీ డికొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదిలా ఉండగా మూడేళ్ల క్రితం ఇతని కుమారుడు అనారోగ్య కారణంగా మృతి చెందాడని, చంద్రశేఖర్ గతంలో అనేక దినపత్రికల్లో పాత్రికేయుడిగా పనిచేశారని, ప్రస్తుతానికి గత 25 ఏళ్లుగా సూపర్ హిట్ సినిమా పత్రికకు రిపోర్టర్ గా పని చేస్తున్నాడని అలాగే తీర్థయాత్ర అను పత్రికకు ఎడిటర్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు .

మరియు మధురవాడ కాపునాడు సంఘానికి కోశాధికారిగా కూడా పనిచేస్తున్నాడని తెలిపారు. సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని సేవ పరీక్షకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆనందపురం పోలీసులు తెలిపారు.

## సీఎం జగన్ సుపరిపాలన చూసి టీడీపీ వాళ్లు ఓర్వలేక పోతున్నారు

**-- ప్రగతి భారత్ ఫౌండేషన్ సేవలు అమోఘం**

**-- ఉత్తరాంధ్ర ప్రజలు సౌమ్యులు**

**-- 43వార్డు లో ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కె.కె రాజు**



దొండపర్తి : సీఎం వై ఎస్ జగన్ సుపరిపాలన చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు దుయ్యబట్టారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వార్డు చెక్కుడ్రాయ్ బిల్డింగ్ వద్ద శుక్రవారం ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వార్డులో 250మంది ఆటో డ్రైవర్లకు కె.కె రాజు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి భారత్ ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి స్కూల్ కి వెళ్లే పిల్లలు దగ్గర నుండి 60సంవత్సరాలు దాటిన వృద్ధులు వరకు కూడా అందరికి అన్ని రకాలుగా నరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజాయితీ,నిబద్ధత,పట్టుదల,కష్టపడి పనిచేసే తత్వాన్ని మన అందరం కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మనఅందరం జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి మంచి సూపరిపాలన అందిస్తుంటే హైదరాబాద్ లో కూర్చొని జూమ్ వీడియోలతో, వీడియో కాన్ఫరెన్స్ లతో చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే విదంగా రాజకీయాలు చేస్తున్నారని కావున సమయం వచ్చినప్పుడు టీడీపీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. విశాఖపట్నంలో నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలు గెలిచినా కూడా ఎక్కడా పక్షపాతం లేకుండా ముఖ్యమంత్రి అయిన తరువాత ఉత్తరాంధ్రను అభివృద్ధి పరచాలి ఉత్తరాంధ్ర ప్రజలు సౌమ్యులు ఎవరినైనా స్వాగతిస్తారు అభివృద్ధి కాక్షిస్తారు విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా చేయటం ద్వారా ఇక్కడ అందరి సహకారంతో ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా ఉన్న అందరికి ఉద్యోగాలు వస్తాయని మంచి ఆలోచనలతో విశాఖపట్నంను ప్రపంచంలో నంబర్-1 నగరంగా అభివృద్ధి చేయాలని మన జగన్మోహన్ రెడ్డి గారు కంకనబద్ధులు అయి ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 43వార్డు వైకాపా అభ్యర్థి పి.ఉషా శ్రీ,44వార్డు అభ్యర్థి భానాల శ్రీను,దుప్పలపూడి శ్రీనివాసరావు,గంగా మహేష్,కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# వాతావరణ సమతుల్యతను కాపాడుకుందాం

- స్వచ్ఛంధ సంస్థలకు ఎమ్మెల్యే పిలుపు



విజయనగరం : పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి , భూగర్భ జలాల పెరిగేందుకు, వాయుకాలుష్యాని అరికట్టేందుకు అందరూ కృషిచేసినాడు వాతావరణ సమతూల్యత కాపాడటం జరుగు తుందని పలు స్వంచ్ఛంధ సంస్థలకు ఎమ్మెల్యే కోలగట్ల వీరబద్రస్వామి పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం స్థానిక బాబా మెట్ట దర్గా సమీపాన ఏటికె స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో రోటరీ (విజయనగరం,) చేయూత ఫౌండేషన్ సొసైటీ సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జల, వాయు, భూగర్భ పక్షులు, జంతువులు కూడా పర్యావరణ కాలు ష్యం ముప్పుకు గురి అవుతున్నాయని..

ఇక మానవ జాతిపై చెప్పుకోలేని దెబ్బతీస్తున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. వైరస్‌లు సోకకుండా తగు జాగ్రత్తలతో పర్యా వరణాన్ని కాపాడుకుంటే రాబోవు కాలంలో మానవజాతి మనుగడ ఆరోగ్యకరంగా ఉంటుం దని భావించారు. ఎమ్మెల్యే కోలగట్ల వీరబద్రస్వామి ముందుగా మొక్కలునాటి కార్యక్రమం ప్రారం భించారు. డాక్టర్ వేంకటేశ్వర రావు పర్యావరణ సమతూల్యత గూర్చి విపులంగా వివరించారు. ఏటికె సంస్థ సుమారు 200 మొక్కలు నాటారు. వాటి సంరక్షణబాధ్యత చేపట్టాలని , ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏలికె సంధ అధ్యక్షులు ఎం.డి. ఖలీలుల్లా షరీఫ్, కార్యదర్శి ఎం.విజయ భాస్కర్, రోటరీక్లబ్ విజయనగరం నుంచి డాక్టర్ వేంకటేశ్వరరావు, కె.రవి, టి.వి.ఎం.రాజు, చేయూత సంస్థకు చెందిన ముడిదాపు రాము, ఎక్సైజ్ ఎస్.ఐ పి.చిన్నంనాయుడు, బాలల హక్కుల పరి రక్షణ సంఘ సభ్యులు ఎస్.అచ్చిరెడ్డి, వి.ఎన్.ఎస్.మూర్తి, ఎం.శ్రీకాంత్ (డిపిఓ ఎస్ఎస్,ఎస్) తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతులను ఆదుకోవాలి



గొలుగొండ : రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపుమేరకు శుక్రవారం గొలుగొండ మండలం కొత్త మల్లంపేట గ్రామ సచివాలయం వద్ద వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, పేద రైతులను, వృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కరోనా లాక్‌డౌన్ కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సాపిరెడ్డి నారా యణమూర్తి, నాయకులు ఎన్.చిరం జీవి, బి.గంగరాజు, రైతులు పాల్గొన్నారు.

# హృద్రోగ బాధితునికి మందులను ఇచ్చి ఆదుకున్న వానపల్లి



విశాఖపట్నం : 31వ వార్డు గాజులవీధిలో ఉన్న ముస్లిం సోదరుడు నూర్ అలాం హృద్రోగ బాధితుడు. ఇతను దినసరి ఆదాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. కరోనా లాక్ డౌన్ వల్ల ఆదాయం కోల్పోయి అతనికి మందులు కూడా కొనుకొనే స్తోమత లేక ఇబ్బంది పడుచున్నాడు. సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్, ఎక్స్ కార్పొరేటర్ వాన పల్లి రవికుమార్ అతనికి అవసరం అయిన మందులు గతంలో ఇచ్చినవి అయిపోవడం తో మళ్లీ అతనికి మందులను ఇచ్చి ఆదుకున్నారు.

ఈ సందర్భంగా అతనికి ఎన్ని నెలలు మందులు అవసరమో అంత వరకు నేను ఏర్పాటు చేస్తానని తెలియచేశారు. ముస్లిం సోదరులు అందరూ రవికుమార్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సెక్రెటరీ సారిపల్లి మహేష్, రమాదేవి, రవి, వెంకీ, లీల, లక్ష్మి, నరేష్, మురళి, వెంకటాద్రి, నాయుడు, మున్నార్ బాయ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణంతోనే మనుగడ సాధ్యం

- పోతిన శ్రీనివాస్

మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డు ఏఎస్ఆర్ నగర్ లో పా పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వార్డ్ వైసీపీ అధ్యక్షులు పోతన శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా దీనికి ఆధారం భూమి. గాలి, నీరు, నింగి, నిప్పు, నేల అనే పంచభూతాల వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుంది. వీటిలో ఏ ఒక్కటి లోపించినా జీవనం అస్తవ్యస్తమవుతుంది. భూమిపై అన్ని వనరులూ సక్రమంగా ఉంటేనే మానవ అభివృద్ధి నిజమవు తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వాండ్రాసి రవికుమార్, సాయి కుమార్, చీ.బాబ్జి, బెల్లాపు పాపారావు, బంగారు ప్రకాష్ షరీఫ్, శ్రీను, సతీష్, గణేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలను మాఫీ చేయాలి : డిహెచ్‌పిఎస్ నిరసన

నవరత్నాల్లో కాకుండా ప్రత్యేక పథకం ప్రవేశపెట్టండి అంటూ అబీద్ సెంటర్లో ధర్నా



నర్సీపట్నం : రాష్ట్రంలో అన్ని ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఉన్న రుణాలను మాఫీ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. నవరత్నాల్లో కాకుండా దళితుల కోసం ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీలకు ఇప్పటి వరకు అందించడానికి సంక్షేమ పథకాలు కలిపి 6 437 కోట్లు ఇచ్చినట్లు చెప్పడం వల్ల దళితు లకు ఒరిగిందేమీ లేదన్నారు. వారి ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక కార్యక్రమం రూపొం దించాలన్నారు. కరోన సమయంలో సహాయార్థం మీరు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏ పథకానికి నోచుకోని వారు కూడా ఉంటారన్నారు. దళితులుగా ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చేలా ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్ పియస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డొక్కా చినరాజుబాబు, జిల్లా సహాయ కార్యదర్శి మార్తి అప్పలరాజు, సామాజిక హక్కుల వేదిక కన్వీనర్ రాము నాయుడు, పట్టణ సిపిఐ కార్యదర్శి రుత్తల అప్పలనాయుడు, గురుబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని

# బీజేపీ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటిన డా.కంభంపాటి



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్క రించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. బీజేపీ విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వి.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా డా.హరిబాబు మాట్లాడుతూ 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం జరిగిందని, ఈ సందర్భంగా 1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది కావున 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు అని అన్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ మును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ మొక్కలను పసిపిల్లలు వలె సాకాలని అన్నారు. హుద్ హుద్ తుఫాన్ తరువాత విశాఖలో ప్రతివారు మొక్కలు నాటి విశాఖను పొల్యూషన్ బారీ నుండి రక్షిస్తున్నారు అని అన్నారు. అలాగే అందరు మొక్కలు నాటి విశాఖను కాలుష్య రహితంగా తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌వివిఎస్ ప్రకాష్, వి. నాగేంద్ర, జగపతి రాజా బహదూర్, నగర ఉపాధ్యక్షులు దుర్గరాజు, ప్రసాద్ కెవిఎస్ఎన్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై అవగాహన చిత్రం ఆర్ఆర్ఆర్ విడుదల



విశాఖపట్నం : విశాఖనగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం వారి నిర్వహణలో దిగ్విజయంగా నడుస్తున్న టీవీ టూరిజం , వరల్డ్ ఫస్ట్ ఇనిషియేటివ్ ఎంటర్టైన్మెంట్ ఛానల్ హెచ్‌డి వెబ్ రిజినల్స్ లో బాగంగా సరికొత్త కధనం... 'ఆర్ఆర్ఆర్' - పర్యావరణం పై అవగాహన చిత్రం విడుదల నాలుగు సార్లు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత శ్రీ మణి భూషణ్ గారి దర్శకత్వం లో - ఈ చిత్రం ప్లాస్టిక్ ప్రపంచానికి ఎంత వినాశనం కలిగిస్తుందో అనే నేపథ్యం లో సాగిన సమకాలీన ప్రేమకధ ... ప్రజలను అవగహన పరచడానికి తీశామని రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ త్రి ఆర్ ప్రిన్సిపుల్స్ ద్వా ర పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ప్రేమ అనే కధనం తో అవగాహన చిత్రం అవార్డు కోసం రూపొందించామని అందరి మన్నలను పొందాలని...ఈ చిత్రం లో నటించిన గణేష్, ప్రణవి, ఆదిత్య భూషణ్ , మహేష్,సీత దేవీ,సత్యం నాయుడు, ముత్యాల రావు వారి పాత్రల మేర మంచి ముత్యాల రావు వారి పాత్రల మేర మంచి నటన ప్రతిభని కనపరచారని, కెమెరా శేషగిరి పనితనం అదనపు ఆకర్షణ గవిశాఖ అందాలు అలరించాయని, తన ఎడిటింగ్ ప్రతిభ తో ఫీల్ ను కలిగించిన శ్రీమతి నీరజ, తనదైన శైలి తో చిత్ర విజయానికి కారకుడైన, మంచి అభిరుచి, సామజిక స్పృహ కలిగిన దర్శకుడు మణి భూషణ్ గారు విజయం సాధించారు ... ఈ చిత్రం సామాజిక మాధ్యమాల లో ప్రభంజనమ్ సృష్టిస్తుంది అని శ్రేయోభిలాషులు అభినం దనలు తెలియపరిచారు. ఈ చిత్రాన్ని చూడా లంటే ఈ యూట్యూబ్ టీవీ టూరిజం ఛానల్ లో చూడొచ్చని తెలియ పరిచారు. ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూసి సామజిక చైతన్యపొంది పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ కానుకగా దీనిని విడుదల చేశామని తెలిపారు.

# వివేకానంద సంస్థ మహిళా సభ్యుల సేవలు అభినందనీయం

## వీఎంఆర్డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా సభ్యుల సేవలు అభినంద నీయమని.. వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ కొనియాడారు. వివేకానంద మహిళా సభ్యుల.. సేవలు ఎందరో మహిళలకు ఆదర్శప్రాయం అని ఆయన అభినం దించారు. సంఘ సేవకులు ముజీఫ్ ఖాన్ ఆర్థిక సహాయంతో... మహిళా సభ్యులకు చీరలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అంద జేశారు. లాక్ డౌన్ కారణంగా ఏ ఒక్క నిరుపేద కూడా ఆకలితో ఉండ కూడదనే ఆశయంతో...76 రోజు లుగా మహిళా సభ్యులు అలు పెరగకుండా శ్రమిస్తున్నారని అలుపెరగకుండా శ్రమిస్తున్నారని అభినందించారు. వేకువజాము మూడు గంటలకే.. వంటలు ప్రారంభించి, తెల్లారేసరికల్లా అల్పాహారాలు సిద్ధం చేసి.. గర్భిణీలకు, శిశువులు తల్లులకు, రోగుల సహాయకులకు, అనాధ లకు అభాగ్యులకు, హమాలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, చేపలు అమ్మే మత్స్యకార మహిళలకు అందజేస్తు న్నారని కొనియాడారు. తిరిగి మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందించడం కోసం..వంటల్లో నిమగ్నమవుతున్నారని అన్నారు. దీంతో పాటు స్థానికంగా ఉన్న నిరుపేద కుటుంబాలు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో వారి ఇంటికే వెళ్లి బియ్యం బస్తాలు, కూరగాయలు, నూనె ప్యాకెట్లు, పంచదార, కందిపప్పు, ఇతర నిత్యావసర వస్తువులు, పండ్లు, రొట్టెలు, మాస్కులు, సబ్బులు అందిస్తున్నారని అభినందించారు.

# గోవాడలో జనరేటర్ విద్యుత్ వైర్ షాక్ తగిలి మహిళ మృతి





ఘటనా స్థలం వద్ద మృతి చెందిన కవల నూకరత్నం - ప్రమాద స్థలం వద్ద ప్రసన్న వదనంలో కుటుంబ సభ్యులు, బంధువులు

చోడవరం : మండలంలోని గోవాడ గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో జనరేటర్ విద్యుత్ వైర్ షాక్ తగిలి కవల నూకరత్నం (48) శుక్రవారం మృతి చెందింది. అంబే రు పురం గ్రామానికి చెందిన నూకరత్నం స్థానికంగా ఉండే ఎస్బిఐ లో రోజువారి స్వీపర్ గా పనిచేస్తుంది. రోజులాగే బ్యాంకు ఆవరణ వెనుక భాగంలో చీపురుతో జనరేటర్ సమీపంలో శుభ్రం చేస్తుం డగా జనరేటర్ కు ఉన్న వైరు ఆమెకు తగలడంతో ప్రమాదానికి గురై అక్కడికక్కడే చెందింది.

దీంతో కుటుంబ సభ్యులు పోలీసు లకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల వివరాలు సేకరించాడు. పంచనామా నిర్వహిం చిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు.

కాగా మృతురాలు నూకరత్నం కు ఇద్దరు కాగా భర్త ఇటీవల కాలంలోనే మృతి చెందడంతో బ్యాంకులో స్లీపర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ నెట్టుకు వస్తుంది. తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉండటం పలువురును కలచివేసింది. ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని స్థానికులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పర్యావరణ చట్టాలను ఉల్లంఘించిన
# ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం : మే 7న జరిగిన ఎల్జీ పాలిమర్స్ ఘటనపై ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా గురువారం విశాఖపట్నంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోపాలపట్నం పెట్రోల్‌బంక్ నుండి పెందుర్తి వరకు ప్రజా మానవహారం చేయాలని నిర్ణయించాయి. పర్యావరణ చట్టాలను ఉల్లంఘించిన ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా కరోనా విపత్తు సమయంలో కూడా వెయ్యి మంది పాల్గొన్నారు. పోలీసులు ఈ మానవహారాన్ని ప్రశాంతంగా జరగడానికి సహకరించడానికి బదులు సామూహిక అరెస్టులకు పాల్పడ్డారు. 163 మంది స్త్రీ, పురుషులను అరెస్టు చేసి సుదూర ప్రాంతాలకు తరలించారు. పర్యావరణా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమం అయినప్పటికీ పోలీసులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం దుర్మార్గం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణానికి హానిచేసి పర్యావరణా చట్టాలను ఉల్లంఘించే పరిశ్రమలపై చర్యలు తీసుకోవల్సిందిపోయి, పర్యావరణాన్ని కాపాడాలని కృషిచేస్తున్న వారిని అరెస్టు చేయడం అన్యాయం. 14 మంది ప్రాణాలు పోవడానికి, వందలాది మంది అనారోగ్యం బారినపడ్డ ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యాన్ని రక్షించే చర్యలకు ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు గారు మాట్లాడుతూ శాంతియుతంగా మానవహారం చేస్తున్న ప్రజలను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీసుల చర్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వున్నాయన్నారు. ఈ పోరాటం ప్రజలు మరియు బహుళజాతి కంపెనీల మధ్య జరుగుతున్న పోరాటంగా అభివర్ణించారు. అనేక కమిటీలు ఎల్జీ పాలిమర్స్ కంపెనీని దోషిగా పేర్కొన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కంపెనీకి అనుకూలంగా వ్యవహరించడం భాదకరమన్నారు. భవిష్యత్‌లో మరింత ఉధృతంగా పోరాడేందుకు సన్నద్ధం కావాలని ప్రజానికానికి పిలుపునిచ్చారు. దేశాన్ని కాపాడుకోవడంలో మరియు పర్యావరణాన్ని రక్షించుకోవడంలో ఈ పోరాటానికి మద్దతు ఇచ్చిన అంతర్జాతీయ సంస్థలకు మరియు ప్రజానికానికి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటం భవిష్యత్‌లో కొనసాగుతుందని తెలియజేశారు.

# అన్నవరంను సందర్శించిన రోటరీ గవర్నర్ - వీరభద్రారెడ్డి




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో రోటరీ ఇంటర్నేషనల్ 3020 గవర్నర్ ఎమ్.వీరభద్రా రెడ్డి అధికార పర్యటన నిమిత్తం అన్నవరం రోటరీ క్లబ్ ను శుక్రవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన అన్నవరం రోటరీ క్లబ్ చేసిన కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.అలాగే కోవిడ్-19 పరిస్థితులలో కూడా రోటరీ ఇంటర్నేషనల్ ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని,ముఖ్యంగా 3020 క్లబ్ 6 కోట్ల విలువైన సేవా కార్యక్రమాలు కోవిడ్ బాధితులకు చేసి పలువురు ప్రశంసలు పొందిందని తెలిపారు.

అదేవిధంగా పోలియో నిర్మూలనకు రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గుర్తుచేసారు.

ఈ సందర్భంగా ఆయనతో పాటు తుని రోటరీ క్లబ్ సభ్యులు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గణేష్ పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో అన్నవరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దాసరి.శ్రీను,సెక్రటరీ భాస్కరరావు,క్లబ్ సభ్యులు గంటసాల. వెంకట్,వేణు, రవి మాష్టారు, కేశవరాజు, శ్రీకాంత్. గంగాధర్,శంకర్,దొర, రమణమూర్తి, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోఛ్ఛారణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.ఈ కార్యక్రమాలు పురోహితులు చెళ్ళపిళ్ళ.ప్రసాద్ శర్మ,ముత్య వెంకట్రావు, కూచిభట్ల ప్రసాద్ మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్ సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంను అందరమూ కాపాడుదాము
## మనల్ని ప్రకృతి కాపాడుతుంది
### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ అనిల్ కుమార్

అనంతగిరి : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో గల కామన్ సర్వీస్ పోయింట్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా ఎస్‌బిఐ బ్రాంచి ఆవరణలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్,ఎకౌంట్ ఆఫీసర్ రమణమూర్తి ల చేతులమీదుగా జీడి మామిడి మొక్కలను నాటారు.అనంతరం అడవులు లేకపోతే మానవాళి మనుగడ లేదని అందరూ అడవులను రక్షించాలని.బ్రాంచి మేనేజర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సి పోయింట్ నిర్వాహకులు పాలెపు సంజీవరావు, సిబ్బంది ప్రశాంతి, కృష్ణ, గురు తదితరులు పాల్గొన్నారు.



**పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటు తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ అనిల్ కుమార్,సంజీవరావు, శాంతి, కృష్ణ,**

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ఏడాది కాలం గడుస్తున్నప్పటికీ తమకు ఇచ్చిన హామీ ని నెరవేర్చలేదని ఆంధ్ర ప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.సూర్య ప్రకాష్ (లింగాలపాలెం హెచ్‌ఎం) ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు తమ బృందంతో కలిసి నర్సీపట్నం ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని సమర్పించారు.



# డొంకినవలసలో డయోరియా లక్షణాలతో వ్యక్తి మృతి

**- 26 మంది వాంతులు, విరోచనాలతో ఆసుపత్రిలో చేరిక,**
**- గ్రామ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శికి, సంబందిత ఎం.పీ.డీ.ఓ.కు గ్రామ ప్రజలు పలుమార్లు కలిసి విన్నవించిన స్పందించని అధికారులు.**
**- రెండు, మూడు రోజుల నుండి డయేరియాతో బాధపడుతున్న పర్యవేక్షణ లేని సంబంధిత ఆసుపత్రి వైద్యులు.**



పాడేరు. : విశాఖ మన్యం హుకుంపేట మండలంలోని గన్నేరుపుట్టు పంచాయితీ డొంకిన వలసలో ఒకే సారి 26 మంది వాంతులు,విరోచనాలు డయోరియా వ్యాధి లక్షణాలతో బాధ పడుతూ ఆసుపత్రిలో చేరారు.అందులో సుడిపల్లి వెంకటరావు(30)సంవత్సరాలు కలిగిన యువకుడు డయోరియా లక్షణాలతో మృతి చెందాడు.గ్రామంలో 68 కుటుంబాలు సుమారు 360 పైబడి జనాభా కలిగిన గ్రామంలో నీటిసదు పాయం సక్రమంగా లేదు. గ్రావిని స్కీం పాడై పోయింది, బోరు పాడైపోయినది. త్రాగునీటి కి మహిళలు పొలాల వద్ద నున్న పాత పాడుబడ్డ నుయ్యి నుండి కలుషి నీటిని సేకరించి త్రాగుతున్నారు.అనేక మార్లు గ్రామ ప్రజలు గ్రామ సచివాలయం కార్యదర్శి,వెల్ఫేర్ అసిస్టెంట్ సిబ్బందికి వినతులు ఇచ్చిన స్పందన కరువైంది.త్రాగునీటి సమస్యకు పరిస్కారం చూపలేదు.ఎం.పీ.డీ.ఓను కలవాలని సలహా ఇచ్చారు.దీంతో గ్రామస్తులు మహిళలు హుకుంపేట ఎంపీడీఓ ఇమ్మనుయెల్ ను కలిసి దరఖాస్తులు ఇచ్చారు.నేడు రేపు అంటూ కాలక్షేపం చేసిన ఎంపీడీఓ పిర్యాదు చేసి చాలా రోజు లైన కనీసం ప్రత్యామ్నాయం గా నీటిని అందివ్వలేక పోయారు.గుక్కెడు మంచినీరు లేక కలుషి నీరు త్రాగి మరణించిన, అధికారులు,ప్రభుత్వం నుండి స్పందన కరువైంది. నిర్లక్ష్యంగా వ్యవహారించిన సుడిపల్లి వెంకటరావు మృతికి కారణమైన గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ ఇమ్మనుయెల్ ను సస్పెండ్ చేసి,చావుకు కారణమైనందున జైలు శిక్ష విధించాలి. అలాగె సంబదిత ఆసుపత్రి వైద్యులు కుడా కనీసం నెలకి ఒకసారి కుడా వైద్య శిబిరాం,వంటి కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

ఇది కుడా కారణం అని కన్నీరు పెడుతున్నారు.అలాగే గ్రామంలో మంచినీటి సదుపాయం కల్పించాలి.మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా క్రింద చెల్లించాలి.

సంబందిత అధికారులు నిర్లక్ష్యం దొరనియే గ్రామస్తుడు సుడిపల్లి వెంకటరావు మృతి చెందారు.సకాలంలో సచివాలయ సిబ్బంది, ఎం.పీ.డీ.ఓ స్పందించి త్రాగునీటి సదుపాయం కల్పించి ఉంటే మృతి చెంది ఉండే వారు కాదని సీ.పీ.ఎం పార్టీ మండల కార్యదర్శి వలస నైని లక్ష్మణరావు,పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మజ్జి వెంకట రమణ,గ్రామ యూత్ నాయకుడు మజ్జి చిట్టిబాబు,గ్రామ ప్రజలు,మహిళలు ఆరోపించారు.

# 27వ వార్డులో పారిశుధ్యం పనులు తనిఖీ




కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్, శుక్రవారం నుండి నగరపాలక సంస్థ పరిధిలో 27వ వార్డులో పారిశుధ్యం పనులును తనిఖీ చేయుటకు వెళ్ళినారు. స్థానిక జగన్నాధపురం వంతెన నుండి పోర్టు వైపుకు వెళ్ళ కెనాల్ రోడ్డు వద్ద నగరములోని అన్ని ప్రాంతముల ప్రజలు వాడిన నీరు ఉప్పుటేరులో తదుపరి సముద్రంలో కలియు ప్రధాన కాలువలను పరిశీలించినారు. అందుపై ఇంజనీరింగ్ విభాగం సిబ్బందికి ఆదేశములు ఇస్తూ కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పెద్ద కాలువలు మరియు వాటి ద్వారా వాడుక నీరు, మురుగునీరు,రాబోవు రోజులలో వర్షాలు పడునపుడు సదరు వర్షపు నీరు రోడ్లుపై నిలబడకుండా కాలువలు ద్వారా సక్రమంగా సముద్రంలోకి వెళ్ళిపోయే విధంగా చూడాలని తెలిపినారు. తదుపరి ప్రభుత్వం వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుచున్న నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని కార్పొరేట్ పాఠశాలల కు ఏమాత్రం తీసిపోనట్లుగా తీర్చిదిద్దుచున్న అభివృద్ధి పనులను తనిఖీ చేయు నిమిత్తం స్థానిక ఎండోమెంట్ పాఠశాలను సందర్శించినారు. స్మార్ట్ సిటి ప్రాజెక్ట్ నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్, వర్చ్యువల్ పద్ధతిలో విధ్యభోధనతో పాటు అత్యున్నత ప్రమాణాలుతో తరగతి గదులు నిర్మాణాలు, మంచినీటి సౌకర్యాలు, పిల్లలకు ఆటలు,వ్యాయామ పరికరాలు వంటి వాటిని పరిశీలించారు. ప్రభుత్వం వారు పాఠశాలలను తెరిచే సమయమునకు ముందుగానే అన్ని అభివృద్ధి వనులు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు.

అదేవిధంగా స్థానిక 5వ వార్డులోని సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ప్రభుత్వ పధకము అయిన హౌసింగ్ కి సంభందించి జరుగు చున్న వెరిఫికేషన్ సమాచారంను సిస్టంలోకి నమోదు చేయు ప్రక్రియను పరిశీలించినారు.సచివాలయం నిర్వహణకు సంభందించిన రిజిష్టర్లు మరియు సిబ్బంది యొక్క పనితీరు ను పరిశీలించినారు. ఈ పర్యటనలో కమిషనర్ వారితో పాటు సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యనారాయణరాజు గారు స్మార్ట్ సిటి సిబ్బంది ఇతర సిబ్బంది హాజరు అయినారు.

# ఎమ్మెల్యేకు గజమాలతో ఘన సన్మానం చేసిన టౌన్ వైసీపీ నాయకులు

### ఉత్సాహంగా పాల్గొన్న కోనేటి రామక్రిష్ణ, తమరాన అప్పలనాయుడు, గుడబండి నాగేశ్వరరావు



నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ లోని ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించి నందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కు పట్టణ వైఎస్ఆర్‌సీపీ నాయకులు కోనేటి రామకృష్ణ ఆధ్వర్యంలో గజమాలతో ఘన సత్కారం జరిగింది. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సన్మాన సభలో పట్టణ వైఎస్సార్ సీపీ నాయ కులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపాలిటీలోని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకులు ప్రజలపై కక్ష సాధింపు చర్యగా అధికారంలో ఉండి, మంత్రి హెూదాలో ఉండి, పన్నులు తగ్గించ లేదన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది తిరక్కుండానే 25 శాతం తగ్గించడం చేసాం అన్నారు. తనకు సహాయం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మంత్రి బొత్స సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో టౌన్ ప్రసిడెంటు కోనేటి రామ క్రిష్ణ, పెద్ద బొడ్డేపల్లి నుండి మాజీ కౌన్సిలర్ తమరాన అప్పల నాయుడు, బలిఘట్టం గుడ బండి నాగేశ్వరరావు నర్సీపట్నం నుండి మ(్రా నాగరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాప్తి నేపథ్యంలో లాక్‌డౌన్‌కు సహకరించండి

### - జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం




అనకాపల్లి : పట్టణంలో విస్తరిస్తున్న కరోనా నేపథ్యంలో స్థానికలందరూ అప్రమత్తమై తగు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం చేపట్టనున్న లాక్ డౌన్ కు సహకరించాలని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం కోరారు .శుక్రవారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ లాక్డౌ నిబంధనలను సడలించిన సమయంలో ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా కేసుల పెరుగుదలను చూశామని పట్టణంలో కూడా కేసులు పెరుగుదల ఆందోళనకరం అన్నారు .ఎప్పటికీ చింత వారి వీధి ,చినబాబు కాలనీలలో కేసులు పాజిటివ్ గా నిర్ధారణ కాగా గవరపాలెం లోని కొన్ని ప్రాంతాల్లో మరికొన్ని కేసులు పాజిటివ్ గా వచ్చిన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాల్సి సమయం ఆసన్నమైందన్నారు .నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ శానిటైజర్ లు మాస్కులు వాడాలని కోరారు.కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అనకాపల్లి ని రెడ్ జోన్ గా ప్రకటించనున్నరని లాక్ డౌన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి అధికారులకు పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. అలాగే జీవీఎంసీ అధికారులు ప్రతి ప్రాంతాలను బ్లీచింగ్ శానిటేషన్ చేసి ప్రజలకు కావలసిన నిత్యావసర సరుకులను తమ ఇళ్ల వద్దకు పంపించే ఏర్పాట్లు చేయాలని కోరారు .ప్రజలు కూడా లాక్‌డౌన్ నిబంధలను పాటించి కరోన వ్యాప్తి చెందకుండా బాధ్యత వహించాలని ఆయన కోరారు.

## మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ...
# మండపర్తి గ్రామ మహిళలు కాళీబిందెలతో నిరసన కార్యక్రమం



అనంతగిరి : మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ కు చెందిన మండపర్తి గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళలు మంచినీటి. సమస్యపరిష్కరించాలని కోరుతూ ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహించడం జరిగింది,విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ పరిధిలో మండ పర్తి గ్రామంలో 300 జనాభా ఉన్నారు ఈ గ్రామంలో గతంలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు మంచి నీటి పైపులైను వేశారు కానీ ఎండలో తీవ్రత వలన బోరులోనించి నీరు రావడం లేదు మోటార్ పనిచేయకపోవడంతో పక్కనే ఉన్నటువంటి గోస్తనీ నది నుండి గెడ్డ నీరు త్రాగడం వలన మలేరియా టైఫాయిడ్ జ్వరాలు వస్తున్నాయి గెడ్డ వచ్చినప్పుడు బురద నీరు తాగడం వల్ల తరచూ అనారోగ్యనాకు గురవుతున్నాము గతంలో మా గ్రామంలో మలేరియా జ్వరాల వలన ముగ్గురు మరణించినారు దీనిపై ప్రభుత్వ అధికారులు శ్రద్ధ వహించి మా గ్రామమునకు మంచి నీటిసమస్య పరిష్కరించాలని అధికారులును కోరుతున్నారు మండపర్తి గ్రామానికి మంచి నీటి సమస్య పరిష్కారం చేయాలని గిరిజన సంఘం నాయకులు దేవుడు తదితరులు కోరుచున్నారు.

# లాక్‌డౌన్‌కు సహకరించండి... : ఎమ్మెల్యే గుడివాడ



అనకాపల్లి : అనకాపల్లిలో కరోనా కేసులు తొలిసారిగా నమోదు కావడంతో మనకు మనమే స్వీయ జాగ్రత్తలు తీసుకొని మహమ్మారిని నియంత్రించాలని ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ కోరారు. గత రెండు నెలలుగా కరోనా కేసుల అనేవి అనకాపల్లి లో నమోదు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నా మనారు. లాక్ డౌన్ నియమాలను పాటించడం లో ప్రజలు, అమలు చేయడంలో అధికారుల చొరవ మరువలేనిదన్నారు. అయితే ఇటీవల కాలంలో వాణి రేడియో హోమ్ తదితర సిబ్బందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు తేలింది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే అని అన్నారు. పది పదిహేను రోజులు మనకు మనమే లాక్ డౌన్ ను పాటించాలని అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని వచ్చినా మాస్క్ ను ధరించడంతో పాటు భౌతిక దూరాన్ని తప్పక పాటించాలన్నారు.

ఈటెల వాణి రేడియో హోమ్ లో కొనుగోలు చేసిన వారు కూడా వైద్య పరీక్షలు చేయించుకావాలన్నారు. వైద్య పరీక్షలు అనేవి మన కుటుంబం కోసం ప్రజా సంక్షేమం కోసం చేయించుకునేవి తప్ప ఎవరు వివక్ష గా భావించవద్దు అన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి




అనకాపల్లి : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో కశింకోటలో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా వేదిక అధ్యక్షులు రాజాన దొరబాబు మాట్లాడుతూ కాలుష్యం బారి నుండి మనకు మనం రక్షించుకోవాలంటే పర్యావరణం కాపాడు కోవాలని, నిర్లక్ష్యం చేస్తే జీవరాసులు మనుగడకే ప్రమాదమన్నారు. నేడు వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోవడం వల్ల స్వచ్ఛమైన గాలి దొరకకపోవడం వల్ల ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. యువకులను చైతన్యం చేసి పర్యావరణ పరి రక్షణకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యర్ర సతీష్, వియ్యపురాజు, సాయి లక్ష్మణ్, గిలకంశెట్టి అప్పారావు, శ్రీను, డొక్కరి హరీష్, సురేష్ బాబు, బాలు, సతీష్, బుద్ద శివ పాల్గొన్నారు.

# 343 మందికి వాహనమిత్ర సాయం



దేవరాపల్లి : మండలంలోని 343 మంది ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా లద్ధి చేకూరినట్లు ఎంపీడీఓ సి హెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో...

ఆమె శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వాహన మిత్ర పథకంలో గత ఏడాది 313 మందికి ఈ పథకం వర్తించగా ఈ ఏడాది మరో 30 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. వీరందరికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి 10 వేల రూపాయలు నేరుగా తమ బ్యాంక్ ఖాతాలో జమచేశారన్నారు. ఆటోడ్రైవర్లుకు 10 వేలు చప్పున రెండు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా

# శ్రీ కర్రి అప్పలస్వామి ఛారిటబుల్ ట్రస్టు



సింహాచలం : నిరుపేద కుటంబానికి మేమున్నామ అంటూ శ్రీ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుంది లాక్ డౌన్ మొదలైన దగ్గర నుంచి గత 76 రోజులుగా నిరంత రాయంగా పేదలకు ఆదుకుంటన్న ట్రస్టు శుక్రవారం 98వవార్డ్ లో గల కుమ్మరి దిబ్బ ఏరియా లో నివాసముంటున్న గోరాజనా రామస్వామి కొండపైన గల సింహగిరి మార్కెట్లో కళాసి గా పని చేస్తూ ఉండేవాడు ఇటీవల ఆయనకు పక్షవాతం వచ్చి అనారోగ్యంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఆ విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ శ్రీ కర్రీ అప్పలస్వామి ఆర్థిక సహాయంతో వారికి ఐదు కేజీల బియ్యం, కేజీ కంది పప్పు, లీటర్ ఆయిలు, కేజీ ఉప్మా నూక, కేజీ పంచదార, సబ్బులు షాంపూలు మరియు రెండు కేజీలు టమాటాలు, రెండు కేజీలు ఉల్లి పాయలు మొదలగు నిత్యవసర వస్తువులు వారికి పంపిణీ చేశారు. కరోనా వైరస్ నాశనం అయ్యే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అడవివరం సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు కొలుసు గుర్నాథరావు లోగిస గణేష్, మరియు ఎన్ అప్పారావు మొనుకునూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు





కంచరపాలెం : మహిళా వాకర్స్ క్లబ్ మాధవధార అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మాధవధార , నరసింహనగర్, రైవాడ వాటర్ ట్యాంక్. భయ్యా బాక్సింగ్ కోచింగ్ సెంటర్.. బాల బాలికలతో ప్లకార్డులు చేతపట్టుకుని బిర్లాకుడలి వరకు భౌతిక దూరాన్ని పాటిస్తూ..పర్యావరణాన్ని కాపాడండి..భూతాపాన్ని తగ్గించండి..పచ్చని చెట్లు. ప్రగతికి మెట్లు... అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా 101 ఎలెక్ట్ గవర్నర్ వాకర్ ఎ. లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ కై పిల్లలకు చిన్నప్పటి నుండి మొక్కలు నాటడం..వాటి ప్రాధాన్యత తెలియచేయడం..తల్లిదండ్రులు నేర్పాలని హితవు పలికారు జిల్లా 101 సమన్వయకర్త. వాకర్ కే . మాధవి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ఇంకుడు గుంతలు తవ్వి భూజల నిల్వ సామర్థ్యాన్ని పెంచు కోవాలని ప్రతి ఇంటి ముందు 1 మొక్క పెరటిలో 1 ఇంకుడు గొయ్యి తవ్వి పెట్టుకోవాలని సూచించారు. అధ్యక్షురాలు వాకర్ ఇందిరాదేవి మాట్లాడుతూ. చెట్లను బిడ్డల్లా పెంచితే అవి తల్లిలా ఆదరిస్తుందని అన్నారు కార్యదర్శి వాకర్ శిరీష మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అన్నారు. అనంతరం స్థానిక సుదర్శన్ పార్క్ లో డిప్యూటీ గవర్నర్ వాకర్ వి . ప్రమీల 30 తులసి మొక్క లను నాటి మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని తెలియజేశారు. కార్యదర్శి శిరీష తో కలసి తులసి మొక్కలను నాటారు ఈ సందర్భంగా10 సంవత్సరాల లోపు చిన్నారి బాల బాలికలకు ఆన్ లైన్ లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా 101 గవర్నర్ వాకర్ పిల్లా .అర్జునుడు చేతుల మీదుగా సాయంత్రం జిల్లా 101 ఆఫీస్ వద్ద బహుమతులు అందజేస్తారు. కార్యక్రమంలో యోగ గురువు ఎం.శేషుమణి, జాలి వాకర్ డి. హిమబిందురజని ,లలిత. లీలా నాయుడు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో దుకాణాల ఏర్పాటుపై కలకలం



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధిలో గత కొంత కాలంగా కొమ్మాది కూడలి జాతీయ రహదారి అనుకోని వున్నా దుకాణాలను తమ కాలనీలోకి తరలించడం సరికాదంటూ శ్యామ్ నగర్, టైలర్స్ కాలనీ ప్రజలు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు వినతి పత్రం సంపర్పించారు. దుకాణాలను ఇక్కడకు తరలించడం వలన ట్రాఫిక్ మరియు అనేక సమస్యలు ఎదురవుతాయని ఇప్పటికే తమ కాలనీలకు వచ్చే రహదారి ఇరుకుగా ఉందని, అంతలోనే దుకాణాలను ఏర్పాటు చేయిస్తున్నారని కాలనీ పెద్దలు జోనల్ కమిషనర్ ఎదుట విన్నవించుకున్నారు. దుకాణాల ఏర్పాటుకు వేరే ఎవ్వరికి ఇబ్బంది లేని ప్రాంతంలో ఏర్పాటు చెయ్యాలని కోరారు. అనంతరం జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇబ్బందికరంగా లేకుండా చూస్తామని తెలియజేశారు. దీనిపై దుకాణదారులు స్పందించి చేతి పనివారులు ప్రజలకు ఇబ్బంది లేని చోట అంతంతమాత్రంగా వస్తున్న చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్న మాకు ఒక గుత్తేదారు ని కారణంగా సంబంధిత శాఖల అధికారులు తొలగింపు కు సన్నద్ధమై వచ్చిన కారణంగా వారికి మాగోడును వెల్లబోసుకున్నామని అనంతరం అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేని చోట చూచుకొండి అని తెలిపారు అంతే కాని అంతకు మించి రాజకీయ నాయకులు, అధికారులు మాకు ఎటువంటి అధికారిక హామీలు ఇవ్వలేదని దుకాణం దారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## వైసీపీ 50వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్



కంచరపాలెం : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని వైసీపీ 50 వ వార్డు కార్పొరెటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం వార్డు పరిధి పలు ప్రాంతల్లో వివిధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రస్తుతం కాలుష్య కోరల్లో చిక్కుకున్న దేశాన్ని కాపాడవలసిన బాద్యత మనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు బాద్యత గా భావించి తమ పరిశర ప్రాంతల్లో మొక్కలు నాటడం వల్లే అది సాధ్యమన్నారు. ఇంటికి ఒక్క మొక్క 'నాటుదాం - ప్రాణ వాయువును పెంపొందిచడం' అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రసాద్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హట్టగూడ సమీపం వద్ద ఆటో మోటార్‌సైకిల్ లిస్ట్ ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు



అరకులోయ : మండలంలోని చిన్న లవుడు పంచాయితీ పరిధిలోగల హట్ట గూడ గ్రామ సమీపం వద్ద ఆనకట్ట లో ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో బైక్ ఈ గాయాలయ్యాయి.

గాయ పడిన వ్యక్తి అరకులోయ మండలం డుంబ్రిగుడ గ్రామానికి చెందిన వ్యక్తి వీరికి హుటాహుటిన వన్ జీరో ఎయిట్ అంబులెన్స్ వద్ద అరకు లోయ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# ఉద్యానవన శాఖను పునఃప్రారంభించాలి



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరం గా నిలిచిన ఉద్యానవన శాఖను పునః ప్రారంభించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డిఓ సీతారామారావుకు బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం , విశాఖపట్నం రైతులకు ఉపయోగకరంగా నిలిచే ఉద్యానవన శాఖ పై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. జీడిమామిడి ,మామిడి, కొబ్బరి వంటి అనేక పంటలకు వంగడాలు ఆవిష్కరించడం తో పాటు వ్యాధి నివారణ చర్యలు కు సంబంధించి రైతులకు అండగా నిలిచే లేదన్నారు. అలాంటి పరిశోధన శాఖ ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ద్వారపూడి పరమేశ్వరరావు, చదరం నాగేశ్వరరావు, కర్రీ రామకృష్ణ, భక్త సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖ నగర పోలీస్ కమీషనర్ ఆర్.కె. మీనా కు పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రముఖ వైద్యులు డా॥ రామ్‌కుమార్

# జిఓ నెంబర్ 3 పై ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలి

## గిరిజన సంఘం నాయకులు కిల్లో మొసియా



అనంతగిరి : అనంతగిరి మండలంలో జీవో నెం.3 పై ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని అనంతగిరి అంబేద్కర్ విగ్రహం దగ్గర గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

జీవో నెం. 3 ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని ఈనెల 9 వ తేదీన జరిగే ఏజెన్సీ రాష్ట్ర బంద్ జయప్రదం చేయాలని ఉద్యోగ. కార్మిక. కర్షక. వర్తక సంఘాల వారు 9 న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. సోమర. ఎస్. రాంబాబు. ఎన్. మలేశ్వరరావు. వి. భాస్కర్ రావు. ప్రసాద్ మాస్టర్లు గిరిజన సంఘం నాయకులు కె. మోస్య. ఎస్. కొండలరావు. ఎస్. నాగులు. డి. గంగరాజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# వ్యర్థాల బదలాయింపునకు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం



అమరావతి : పారిశ్రామిక సంస్థలు ఏమాత్రం కష్టపడాల్సిన పనిలేకుండా.. తమ వద్ద ఉన్న వ్యర్థాల గురించి ఆన్‌లైన్‌లో నమోదుచేస్తే వాటిని తీసుకెళ్లి కాలుష్య రహితంగా ట్రీట్ చేసే ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సిద్ధం చేసింది. ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ సంస్థ (ఏపీఈఎంసీ) అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన వ్యర్థాల బదలాయింపునకు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను శుక్రవారం రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఈఎంసీని ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు గౌతం రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, బాలినేని శ్రీనివాసరెడ్డి, సీఎస్ నీలం సాహ్ని, స్పెషల్ చీఫ్‌సెక్రటరీ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఏపీపీసీబి మెంబర్ సెక్రటరీ వివేక్‌యాదవ్ పాల్గొన్నారు. పరిశ్రమల నుంచి వ్యర్థాల నిర్వహణ బాధ్యతలను ఇకపై ఏపీఈఎంసీ చేపట్టనుంది. పర్యావరణ నియమాలు, నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయనుంది. దీని కోసం దేశంలోనే మొదటిసారిగా ఆన్‌లైన్ వేస్ట్ ఎక్స్‌ఛేంజ్ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేశారు. వ్యర్థాల నిర్వహణలో కచ్చితమైన ట్రాకింగ్, స్క్రూట్నీ, ఆడిటింగ్ ప్రక్రియలు నిర్వహించనున్నారు. కాగా.. కలుషిత వ్యర్థాలను సమర్థంగా నిర్వహించే ట్రీట్‌మెంట్ వ్యవస్థలేని పరిశ్రమలు ఈ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించే సంస్థలకు అప్పగించాల్సి ఉంటుంది. ఇలా పరిశ్రమలు వ్యర్థాల సమర్థ నిర్వహణ సంస్థలను ఆన్‌లైన్ వేదికగా కలిపేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ సంస్థ సంధానకర్తగా వ్యవహరిస్తుంది. ఇందుకుగాను వ్యర్థాల నిర్వహణ సంస్థలకు, ఏపీఈఎంసీకి పరిశ్రమలు కొంత రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ తరహా ఆన్‌లైన్ వేస్ట్ ఎక్ఛేంజ్ ప్లాట్‌ఫామ్ దేశంలోనే ఇది మొదటిది కావడం విశేషం.



# మానవ మనుగడకు ప్రకృతే ఆధారం

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్.జీ.జీ.ఓ.ఎస్ కోలనీలో మొక్కలను నాటిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వార్డు అక్కయ్యపాలెం ఎన్.జీ.జీ.ఓ.ఎస్ కోలనిలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు స్థానిక వైకాపా నాయకులుతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ మానవులకు మనుగడనిచ్చే ప్రకృతిని ఆరాధించుకోవాలి, కాపాడుకోవాలి కానీ మనుషులు స్వార్థం కోసం వాటిని వాడుకుంటూ ప్రకృతి మాతను నిర్లక్ష్యం చేస్తున్నారని అందుకే ప్రకృతి విపరీత్యాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రకృతి మనకు ఎంతో మేలు చేస్తున్నప్పటికీ దాన్ని మానవజాతి నాశనం చేస్తున్నారనే చెప్పాలి.

అందుకే పర్యావరణాన్ని రక్షించుకోవాలనే సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలని ప్రపంచ వ్యాప్తంగా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నారని,ఈ పర్యావరణ దినోత్సవంను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీచే 1972, జూన్ 5వ తేదీన జరపాలని నిర్ణయించబడిందని తెలిపారు.

కావున ప్రతి మానవాళి పర్యావరణాన్ని కాపాడాలంటే ఒకటే మార్గమని అందరూ తప్పనిసరిగా ఇంటి దగ్గర చెట్లును నాటాలని, నాటిన చెట్లును కాపాడుకోవాలని,పచ్చని చెట్లు -ప్రగతికి మెట్లు అని కె.కె. రాజు అన్నారు.

వార్డు లో రాజకీయ, వ్యక్తిగత మిత్రులకు మొక్కలు నాటడం పైన అవగాహనా తెలిపి మొక్కలను నాటామని తెలిపానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో ఎన్విరాన్మెంట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవం



విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది మొత్తం1.02 మొక్కలను నాటాలని పోర్ట్ యాజమాన్యం లక్ష్యంగా నిర్ణయించింది. ఇందుకోసం 3.84 కోట్ల రూపాయలను కేటాయించారు. ఈ కార్యక్రమాన్ని పోర్ట్ చైర్మన్ రామమో హనరావు, ఐఏఎస్, ప్రారంభించారు. వానాకాలం ముగిసెలోపు 1.02 లక్షల మొక్కలను నాటాలని అయన అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ రామమోహనరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పోర్ట్ తన వంతు కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. పోర్ట్ పరిధిలో ఉన్న స్టాక్ లను తార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచుతున్న మని, నిత్యం స్టాక్ నిల్వలపై నీటిని చల్లే విధంగా ఏర్పాట్లు చేశామని, అన్నారు. కాలుష్య నివారణకు అందుబాటులో ఉన్న అన్ని చర్యలు చేపడుతున్నామని నూతన విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చైర్మన్ వెల్లడించారు. అదే సమయంలో పోర్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ బిల్డింగ్ లో ఎన్విరాన్మెంట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను చైర్మన్ రామమోహనరావు ప్రారంభించారు.

ఈ సెంటర్ ద్వారా స్టాక్ యర్డ్‌లో ఎప్పటికప్పుడు పరిస్తితులను గమనించడం తో పాటు తర్ఫలిన్ కవర్స్ సరిగా కప్పి ఉంచరా లేదా అనే అంశాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉన్న సీసీ కెమెరా ల ద్వారా పరిశీలించేందుకు అవకాశం కలుగుతుంది. దీనితో పాటు కాలుష్య నివారణకు పోర్ట్ కొనసాగిస్తున్న పనులను ప్రతి నిముషం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేసేందుకు వీలవుతుంది. ఈ కార్యక్రమంలో డెప్యూటీ చైర్మన్ పి. ఎల్.హరనాథ్, జె. ప్రదీప్ కుమార్, ఎజిశీ, లతో పాటు పోర్ట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# కరోనా కష్టకాలంలో పోలీస్ సేవలు భేష్



విశాఖ సిటీ : కరోనా సంక్షోభ సమయములో కంటైన్మెంట్ జోన్ అయిన అక్కయ్యపాలెం లో ప్రజలు కరోనా బారిన పడకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలను గుర్తించి దాత అయిన డా.భూపేష్ మలరాట 133 మంది పోలీసులకు యునైటెడ్ ఇన్స్యూరెన్సు చేయించి సదరు పాలసీ బాండ్ లను నగరంలోని అక్కయ్యపాలెం నందు నగర పోలీస్ కమిషనర్ ఆర్.కే. మీనా చేతుల మీదుగా అందజేశారు.

# 200 పిపిఇ కిట్స్ విరాళం



విశాఖపట్నం : ఆంధ్రా మెడికల్ కళాశాలకు కోవిడ్-19 నుండి రక్షణకు పిఇ కిట్స్ విరాళంగా ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి సుధాకర్ కు అందజేశారు.

యునైటెడ్ క్రిస్టియన్ ఇంటెరియన్ మినిస్ట్రీస్ సంస్థ నుండి 200 పి.పి.ఇ.కిట్ లను రెవ.కె.ఆర్.సింగ్ శుక్రవారం కళాశాలలో అందజేశారు. ఉప కలెక్టర్ ఎస్.డి. అనిత, డాక్టర్ పద్మలత, డాక్టర్ దేవీ మాధవి, ఉన్నారు.

# ఆటోడ్రైవర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ

- సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం
- పాదయాత్ర హామీలు 90% అమలు
- వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : తూర్పు నియోజకవర్గం పరిధి 21 వార్డ్ లో సీబీఐ డౌన్ వద్ద ఆటో డ్రైవర్ సోదరులకు వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ నిత్యావసర వస్తువలలో భాగంగా 10 ఎస్త్ర ల రైస్ బాగ్ ను, ఆయిల్ ,కందిపప్పు, షుగర్ మరియు రోజువారీ కావాల్సిన సరుకుల తో కూడిన కిట్ ను ప్రగతి భారత్ ఫౌండేషన్ సహకారం తో 316 మందికి అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కు పాదయాత్ర లో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని సీఎం జగన్మోహన్ రెడ్డి గారు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వాహన మిత్ర ద్వారా 10 వేలు ను 4 నెలల ముందుగానే అందించి కరోనా సమయంలో ఆపద్బాంధవుడిగా జగనన్న నిలిచారని అన్నారు. విశాఖ లో ఇంతకు ముందు పాలకులు చేయలేని కనివిని రీతిలో రాజ్యసభ సభ్యులు విజయసాిరెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తూ ప్రగతి భారత్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడం మరువలేనిది అని అన్నారు.

అనంతరం ఆటో కార్మికులు తమ సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో చివరిగా గ్రామ సచివాలయంలో సిబ్బంది తో మాట్లాడి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# సేవాగుణంతో పేదలను ఆదుకోవాలి

- లాక్‌డౌన్ సమయంలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి
- ఏయూ దూర విద్యా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ పూజారి హరిప్రకాష్



మద్దిలపాలెం : సేవా గుణంతో సమాజంలోని ప్రతి పేదవారిని ఆదుకునేందుకు అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ పూజారి హరిప్రకాష్అన్నారు. మద్దిలపాలెం 10వ వార్డ్ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య సిబ్బందికి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, గొండు సీతారాం సూచన మేరకు ప్రొఫెసర్ హరిప్రకాశ్ మరియు ఇతర సిబ్బంది సహాయ సహకారంతో వివిధ రకాల పౌష్టికాహారం ప్యాకెట్లు, కాయగూరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ పి. హరిప్రకాష్ పౌష్టికాహార ప్యాకెట్ లు, కాయగూరలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ,కరోనా లాక్ డౌన్ సమయంలో జివిఎంసి,పారిశుధ్య కార్మికుల అకుంఠిత దీక్ష,శ్రమ లతోనే కరోనా వ్యాధి ప్రభలకుండా కొంత మేరకు కట్టడి చేయగలి గారని కొనియాడారు.

ఇంకా దీని తీవ్రత విలయతాండవం చేస్తున్న తరుణంలో పారిశుధ్య కార్మికులు అనారోగ్యాలకు నిలువరించి వారిలో పౌష్టిక లోపం కొరవడ కుండా తమ వంతుగా వివిధ పౌష్టికాహారం ప్యాకెట్లు, కాయగూరలను అందిస్తున్నామన్నారు, పారిశుధ్య సిబ్బందికి తాము ఎప్పుడు చేదోడు,వాదోడుగా నిలుస్తామన్నారు, సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ ఆంధ్ర విశ్వ విద్యాలయం,దూర విద్య విభాగం డైరెక్టర్,సిబ్బంది,చేదోడు,వాదోడుగా నిరు పేదలైన తాత్కాలిక పారిశుధ్య సిబ్బందికి పౌష్టిక ఆహారం, కాయగూరలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో దూర విద్య విభాగం ప్రతినిధులు కే వి ఎన్ క్రిష్ణ,డాక్టర్ ఎల్.వి.ప్రదీప్,పదో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com